
APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 15-04-2025 | సంపుటి : 15 | సంచిక : 257 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్



అంబేద్కర్‌కు ఘనంగా నివాళి 2లో



తనయుడి క్షేమం కోసం తల్లి తలనీలాలు! 2లో

## పర్యావరణ విధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

- మేం రక్షణకు పాటుపడుతుంటే వారు ధ్వంసం చేస్తున్నారు
- హైదరాబాద్ కంచగచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు
- అంబేద్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది
- వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్ పార్టీ


హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోదీ



**చండీఘడ్- నీలగిరివార్త :** అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం-2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో

మిగతా 2వ పేజీలో...

## ఇప్పటికిప్పుడు ఎన్నికలొస్తే అధికారం తమదే!



- రాష్ట్రంలో మళ్లీ అధికారంపై కేటీఆర్ ధీమా
- కేడర్‌లో జోష్ నింపేందుకు తీవ్ర ప్రయత్నాలు
- ఈ క్రమంలోనే సంచలన వ్యాఖ్యలు చేస్తున్న కేటీఆర్
- ప్రజల్లో పార్టీ బలాన్ని చాటడానికి ఉద్దేశించిందిగా కన్పిస్తున్న నేపథ్యం
- ఎన్నికల ఫలితాలు ప్రజల మనస్తత్వం రాజకీయ సమీకరణలపె విశ్లేషణ

**ప్రత్యేకప్రతినిధి- నీలగిరివార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉంది. ఆ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌కు అనుకున్న ఊపు లేదు. అయినా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం కేడర్‌లో జోష్ నింపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. తాజాగా ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే తెలంగాణాలో అధికారం తమదే అని ప్రకటించారు. కేటీఆర్ చేసిన ఈ ప్రకటన బీఆర్ఎస్ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపడానికి ప్రజల్లో పార్టీ బలాన్ని చాటడానికి ఉద్దేశించినదిగా కనిపిస్తోంది. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ 39 సీట్లతో రెండో స్థానంలో నిలిచినప్పటికీ, కాంగ్రెస్ (64 సీట్లు) స్పష్టమైన విజయం సాధించింది. అయితే, కేటీఆర్ ఈ వ్యాఖ్య ద్వారా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లోని అసంతృప్తి. ఉపయోగిం చుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ 2014 నుంచి 2023 వరకు తెలంగాణలో అధికారంలో ఉండి, రాష్ట్రంలో గణనీయ-ంమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది. కానీ, అవినీతి

మిగతా 2వ పేజీలో...

## ఆ పథకాలను కొనసాగిస్తేనే అంబేద్కర్‌కు నివాళి



- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- అంబేద్కర్ రాజ్యాంగం వల్లే తెలంగాణ ఆవిర్భావం
- అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బీఆర్ఎస్ పాలన
- కాంగ్రెస్ పాలనలో నిలిపివేసిన ఆ పథకాల్ని కొనసాగించాలి

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :** బీఆర్ఎస్ పాలనలో అణగారిన వర్గాలకు ఉపయోగపడే పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని

మిగతా 2లో...




## తెలుగు రాష్ట్రాల్లో రక్తమోడిన రోడ్లు

- వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి
- కడప జిల్లాలో ముగ్గరు..
- జనగామ జిల్లాలో ముగ్గురు దుర్మరణం

తెలుగు రాష్ట్రాల్లో రోడ్లు రక్తమోడాయి. వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. ఏపీలోని వైఎస్ఆర్ కడప జిల్లా, తెలంగాణలోని జనగామ జిల్లాల్లో ఈ ప్రమాదాలు జరిగాయి. కడప జిల్లా ఒంటిమిట్ట నడింపల్లి వద్ద జీపు అతివేగంగా వచ్చి.. ఆర్టీసీ బస్సుతో పాటు పోలీస్ వాహనాన్ని ఢీకొట్టగా ముగ్గురు చనిపోయారు. ఇక జనగామ జిల్లాలో లారీని ఓ కారు వెనుక నుంచి ఢీకొట్టిన సంఘటనలో ముగ్గురు మృతిచెందారు.

2లో

## మంత్రివర్గ విస్తరణలో కొత్త ట్విస్టులు?

- కాలయాపనతో మరికొన్ని గొంతులు లేస్తున్నాయిగా!
- తమకు పదవి రాకుండా అడ్డం పడుతున్న వారిపై ఆశావహుల ఫైర్
- గతంలో హామీ మేరకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనన్న డిమాండ్లు



**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :** మొదటి వారంలో జరగాల్సిన మంత్రివర్గ విస్తరణ గ్రూపు రాజకీయాలతో అటకెక్కిందనే వాదనలు ఉన్న తరుణంలో ఇప్పుడు బహిరంగంగా విమర్శలు, ప్రతి విమర్శలు సాగుతుండటంతో మంత్రి వర్గ విస్తరణ ఎప్పటికయ్యేనో అన్న అభిప్రాయాలు విన్పిస్తున్నాయి. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో మంత్రివర్గ విస్తరణ వ్యవహారం కాక రేపుతోంది. ఓ వైపు పరిపాలనలో ఎదురవుతున్న సవాళ్లు ఎదుర్కొంటూ, ప్రత్యర్థి పార్టీలను ఎదుర్కోవడంలో తంటాలు పడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇంకోవైపు క్యాబినెట్ విస్తరణ అంశం మరింత సంకటంగా తయారైంది. ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న విస్తరణ ఈ ఉగాదికి జరిగిపోతుందంటూ కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలిచ్చిందంటూ ఆశావ హులు సంబురపడ్డారు. మంత్రి వర్గంలోని ఆరు ఖాళీలు ఉన్నాయి. వాటిలో కనీసం ఐదు వీలుంటే మొత్తం అరింటినీ భర్తీ చేసేలా సామాజిక, కులాల సమీకరణలు జిల్లాలకు సమాన ప్రాతినిధ్యం, రాజకీయంగా లాభించే అంశాలను బేరీజు వేసి కాంగ్రెస్ హైకమాండ్ అతికష్టం మీద

మిగతా 2వ పేజీలో...

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

- వర్గీకరణ అమలు చేస్తూ ఉత్తర్వులు
- ఎన్నో ఏళ్ల పోరాటానికి చట్టబద్ధత వచ్చింది
- మంత్రులతో కలిసి ఉత్తర్వులు ఇచ్చిన సిఎం రేవంత్




**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది.. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా వర్గీకరించింది. మూడు గ్రూపులుగా విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్-ఎ లో అత్యంత వెనుకబడిన కులాలకు 1 శాతం రిజర్వేషన్, గ్రూప్-ఇ లో మధ్యస్థ లబ్ధిదారులకు 9 శాతం రిజర్వేషన్, గ్రూప్- ఈలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే కొనసాగించనున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రా-యపడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్దత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజాహిత పథకాలపై ఆయన వివరించారు. యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందించాలనే

మిగతా 2వ పేజీలో...

## కంచగచ్చిబౌలి భూముల వివాదం

### సుప్రీంకోర్టులో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు



**న్యూఢిల్లీ - నీలగిరివార్త :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలి భూములు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతున్న వేళ ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రధాని మోడీ కూడా తాజాగా విమర్శలుచేశారు. ఈ భూములపై ఏప్రిల్ 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూములేనని ఆ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. ఈ భూముల్లోనే సెంట్రల్ యూనివర్శిటీ-, మరికొన్ని ఇనిస్టిట్యూట్‌లు, బస్ స్టాండులు తదితర సౌకర్యాలు ఎన్నో వచ్చాయని సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం సోదాహరణగా వివరించింది. సుమారు 20 ఏళ్లకుపైగా 400 ఎకరాల స్థలం న్యాయ వివాదంలో ఉన్నందున అక్కడ చెట్లు- మొలిచి.. అటవీ ప్రాంతంగా మారిందని ఈ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే కంచ

మిగతా 2వ పేజీలో...



## కారులో చిన్నారుల ఆట

- డోర్ లాక్‌తో ఊపిరాడక మృతి

2లో




## రౌడీషీటర్ దారుణ హత్య

2లో

## విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు

- ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక చర్యలు
- దళితుడిని స్పీకర్ చేసిన ఘనత మాదే
- అమరావతికి ప్రతిష్టాత్మక వర్సిటీల రాక
- రెసిడెన్షియల్ స్కూళ్లల్లో మెరుగ్గైన భోజనం
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు



**గుంటూరు- నీలగిరివార్త :** అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విదేశీ విద్యాదీవెన కోసం గతంలో రూ.467 కోట్లు ఖర్చు చేశాం. కానీ, వైకాపా హయాంలో కేవలం 437 మందికే అవకాశం కల్పించారు. ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం అని వివరించారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేద్కర్ పొందుపరిచారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా అని గుర్తు చేశారు. దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు. పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్ ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు. అంతకు ముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం. ప్రపంచంలో

మిగతా 2వ పేజీలో...

# కారులో చిన్నారుల ఆట

## డోర్ లాక్ పడడంతో ఊపిరాడక మృతి



**చేవెళ్ల- నీలగిరివార్త :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దామరగిద్దలో విషాదం చోటు చేసుకుంది. బంధువుల వివాహానికి వచ్చిన వారి చిన్నారుల మృతి కలకలం రేపింది. గ్రామంలో తీవ్ర విషాదం అలముకుంది. ఆడుకుంటూ వెళ్లిన చిన్నారులు ..కారు డోర్లు లాక్ పడటంతో అందులో ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులు ఊపిరాడక మృతి చెందారు. బంధువుల వివాహానికి వచ్చిన అక్కచెల్లెళ్ల పిల్లలు తన్మయశ్రీ (5), అభినయశ్రీ (4).. ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న కారులోకి వెళ్లారు. అయితే, కారు డోర్లు లాక్ పడటం, అది ఇతరులెవరూ గమనించకపోవడంతో ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. చిన్నారులు ఎంతసేపటికీ కనిపించకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వారి కోసం వెతికారు. చివరకు కారులో అపస్మారక స్థితిలో ఉన్న పిల్లలను గుర్తించి వెంటనే ఆస్పత్రికి తరలించారు. అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కారు డోర్లు ఎలా లాక్ అయ్యాయి? ఇతర కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# రౌడీషీటర్ దారుణ హత్య

**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్ పాతబస్తీలో ఓ రౌడీషీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని వ్యక్తులు అతడిని నడిరోడ్డుపై కత్తులతో పొడిచి హత్యచేశారు. ఫలక్‌నుమా రౌడీ షీటర్ మసీయుద్దీన్‌ను గుర్తు తెలియని వ్యక్తి హత్యచేశారు. ఆదివారం రాత్రి రెయిన్ బజార్‌లో అతనిపై కత్తులతో దాడిచేసి చంపేశారు. అయితే పాత కక్షల కారణంగా అతడి ప్రత్యర్థులే యుద్దీన్‌ను హత్యచేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కాగా, మసీయుద్దీన్‌కు మూడు రోజుల క్రితమే పెండ్లి అయినట్టు తెలుస్తున్నది.

# విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు

మొదటిపేజీ తరువాయి..

చాలా మంది తెలుగువారు ఉన్నారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. మార్గదర్శి, బంగారు కుటు-ంబంలో అందరూ భాగసా-్వములు కావాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చాం. ప్రైవేటు- భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పనిచేస్తున్నాం. పొన్నెకల్లులో ఇంకా 300 మందికి మరుగుదొడ్లు లేవు, 6 నెలల్లో నిర్మిస్తాం. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. ఎప్పుడూ చూడని భయంకర రాజకీయాన్ని 2019-24 మధ్య చూశానని సీఎం చంద్రబాబు అన్నారు. చివరకు తాను కూడా బయటకు రాలేని పరిస్థితి కల్పించారని ధ్వజమెత్తారు. జగన్ హెలికాప్టర్‌లో వస్తుంటే కిందనున్న చెట్లను నరికివేశా-రని గుర్తు చేశారు. ప్రజల అభిమానంతో తెదేపా తరపున 94శాతం అభ్యర్థులు గెలిచారని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం తమదని చంద్రబాబు తెలిపారు. మీలో రాజధాని ఉత్సాహం కనిపిస్తుంది.. భవిష్యత్తులో మేము ఎక్కడికీ వెళ్లాల్సిన పని లేదన్న సంతోషం మీలో కనిపిస్తుంది అన్నారు.

# మంత్రివర్గ విస్తరణలో కొత్త ట్విస్టులు?

మొదటిపేజీ తరువాయి..

తుది కసరత్తును గత నెలలో పూర్తి చేసిందని వార్తలు వచ్చాయి. ఏప్రిల్ మొదటి వారంలో విస్తరణ ఉంటుందని ప్రచారం జరగ్గా చివరి నిమిషంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు తమకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనంటూ ఉమ్మడిగా అధిష్ఠానాన్ని డిమాండ్ చేయడంతో విస్తరణకు బ్రేక్ పడింది. వారికి తోడుగా అటు నల్లగొండ జిల్లా సీనియర్ నేత కేజానారెడ్డి సైతం రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందేనని అధిష్ఠానా నికి లేఖ రాయడంతో కాంగ్రెస్ హైకమాండ్ పునరాలోచనలో పడిందని సమాచారం.

**అడ్డం పడుతున్న వారిపై ఆశావహుల ఫైర్!**

ఏడాదిన్నరగా సహనంతో ఎదురు చూసిన ఆశావహులు మరోసారి విస్తరణ వాయిదా పడటంతో మండిపడుతున్నారు. తమకు మంత్రి పదవులు రాకుండా మోకాలడ్డుతున్నారంటూ బహిరంగ విమర్శలతో గొంతెత్తున్నారు. మంత్రివర్గ విస్తరణపై ఆశలు పెట్టుకున్న వారిలో ప్రధానంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యే కే ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్యే గడ్డం వివేక్, నిజామాబాద్ జిల్లా నుంచి మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ఉన్నారు. రంగారెడ్డి జిల్లాకు అవకాశం ఇవ్వకుంటే తాను రాజీనామాకుకూడా వెనకాడనంటూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అల్టిమేటమ్ కూడా ఇచ్చారు.

**గతంలో హామీ మేరకు డిమాండ్లు**

రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలంటూ జానారెడ్డి లేఖ రాయడం వెనుక తనకు మంత్రి పదవి ఇవ్వకుండా అడ్డుకునే కుట్ర ఉందని రాజగోపాల్ రెడ్డి ఆదివారం చౌటుప్పల్‌లో ఫైర్ అయ్యారు. 30 ఏళ్లు మంత్రి పదవి అనుభవించిన జానారెడ్డికి రంగారెడ్డి, హైదరాబాద్ ఎమ్మెల్యేలకు మంత్రి పదవి ఇవ్వాలని ఇప్పుడు గుర్తుకు వచ్చిందా? అని నిలదీశారు. జానారెడ్డి ధృతరాష్ట్రుడి పాత్ర పోషించి, తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్నాడన్నారు. ఒకే ఇంట్లో యూసుఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్ ఇద్దరు అన్నదమ్ములు క్రికెటర్లుగా ఉన్నప్పుడు, ఒకే ఇంట్లో ఇద్దరు మంత్రులు ఉంటే తప్పేంటని రాజగోపాల్ తన అసంతృప్తిని బహిరంగంగా వెళ్లగక్కారు. భువనగిరి ఎంపీ సీటు గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ అధిష్ఠానం హామీ ఇచ్చింది. మహబూబ్ నగర్, హైదరాబాద్, మెదక్ జిల్లాల్లో ముఖ్యమంత్రికి, మంత్రులకు ఇన్‌చార్జ్ బాధ్యతలు ఇస్తే ఎంపీలను గెలిపించలేదు. ఒక ఎమ్మెల్యేగా నేను భువనగిరి ఎంపీని గెలిపించాను' అని తన ఘనత చాటుకున్నారు. రాజగోపాల్ అంటే గల్లా ఎగరేసుకొని ఉంటాడే తప్ప అడుక్కునే స్థాయిలో ఉండడని.. తనకు ఓపిక నశించిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం జిల్లాలో 9మంది ఎమ్మెల్యేలు గెలిస్తే ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చారని. 11మంది ఎమ్మెల్యేలు గెలిచిన నల్లగొండకు ముగ్గురు మంత్రులు ఎందుకు ఉండొద్దని ప్రశ్నించారు. తాను ఢిల్లీలో పైరవీ చేసే రకం కాదని ఆయన స్పష్టం చేశారు.

# కంచగచ్చిబౌలి భూముల వివాదం

మొదటిపేజీ తరువాయి..

గచ్చిబౌలి భూముల వ్యవహారం వివాదాస్పదం కావడంతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమార్ గత రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉండి. సీనియర్ న్యాయవాదలతో చర్చించి.. ఈ అఫిడవిట్‌ను సిద్ధం చేశారు. సోమవారం దీనిని సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత జరిగింది. మరోవైపు ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వ ఖజానాలో నిధులు నిండుకొన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలిలోని దాదాపు 400 ఎకరాలు వేలం పాట నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ స్థలంలో జేసీబీల సాయంతో చెట్లను సైతం నరికి వేయించింది. ఈ విషయం తెలిసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు ఆందోళనలు, ధర్నాలకు దిగారు. వీరి ఆందోళన తీవ్ర తరం చేయడంతో.. ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ సైతం వారికి మద్దతు ప్రకటించాయి. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులతో పాటు- ప్రతిపక్షాలు ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు స్పందించింది. కంచ గచ్చిబౌలిలో చెట్లు- నరకవద్దంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే ఈ వ్యవహారంలో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇంకోవైపు ఈ భూములపై రేవంత్ రెడ్డి సర్కార్ ఓ లేఖ విడుదల చేసింది. 2003లో ఈ భూములను నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వం ఐఎంజీ సంస్థకు విక్రయించిందని తెలిపింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని రద్దు చేసిందని స్పష్టం చేసింది. అంతేకాకుండా.. ఈ భూములు ప్రభుత్వానికి కేటాయించడంతో.. అందుకు ప్రతిగా ప్రభుత్వం మరో చోట వందలాది ఎకరాలను సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిందని ఆ లేఖలో ప్రభుత్వం సోదాహరణగా వివరించిన సంగతి తెలిసిందే.

# పటిష్ట రాజ్యాంగానికి అంబేద్కర్ పునాది

- ఆయన ఆలోచనా విధానాలే దేశానికి శ్రీరామరక్ష
- అంబేద్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం
- దళితులకు అభయహస్తం ఎప్పుడిస్తారో చెప్పాలి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్




**హైదరాబాద్- నీలగిరివార్త :** కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ. 12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీ-ఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చా రన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు. అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టు-గా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. స్వాతంత్ర్యం÷-ర కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితోపాటు- కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్ర్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ-్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనడం తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అన్నారు. అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కేసీఆర్. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, వారికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- ఆవశ్యకతను బోధిస్తూ, వివరిస్తూ, తెలంగాణకు అన్యాయం జరిగితే పోరాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగా రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్. అలా సాధించుకున్న రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యక్రమాలు అమలుచేశారు. బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వంలో వేలాది మంది పిల్లలను అమెరికా పంపించాం, లక్షలాది పిల్లలను పటిష్టమైన పునాదివేశాం. 1022 పాఠశాలలు పెట్టి, ఒక్కో విద్యార్థిపై నెలకు రూ. 10 వేలు, సంవత్సరానికి లక్షా 25 వేలు ఖర్చుపెట్టి ప్రపంచంతో పోటీ- పడేలా త-యారుచేసి అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్. గురుకులాలు మాత్రమే కాదు, పదేండ్ల కాలంలో 7 వేల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 25 లక్షలు ఇచ్చి విదేశీ విద్య అభ్యసించడానికి తెలంగాణ నుంచి పంపించాం. రాజకీయాల్లో అప్పుడుఅప్పుడు ఓడుతాం.. గెలుస్తాం. అవన్నీ ఒక విషయం కాదు. కానీ కేసీఆర్ లాంటి సాహసి, స్వాప్నికుడు, దమ్మున్న నాయుడు మాత్రమే దళితబంధులాంటి కార్యక్రమాన్ని ఆలోచన చేయగలుగుతాడు. రాజకీయాలు ఆలోచించి లాభనష్టాలు బేరీజు వేసుకుని ఇస్తే సీట్లు- వస్తయా, ఇయ్యకపోతే సీట్లు- వస్తయా అని ఆలోచించేటోనికి అర్థంకూడా కాదు. ఎందుకంటే ఒక రైతుబంధు పెట్టాలన్నా ఖలేజా ఉండాలి. దళితబందు పెట్టాలన్నా, పేదవాడికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పాలన్నా దమ్ముండాలి. ఆ దమ్మున్న నాయకుడే కేసీఆరే. వెయ్యి మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే మొదలైతది. ఆ వెయ్యి మైళ్ల ప్రయాణానికి భారతదేశ స్వాతంత్ర్యానంతరం మొదటిసారి ఒక స్వాప్నికుడిలా ఆలోచించి దళితులు ధనికులు ఎందుకు కావొద్దని ఆలోచించిన నాయకుడు కేసీఆర్. దళితబంధు పథకంతో లక్షలాది మంది జీవితాలను మార్చలేకపోవచ్చు. కేసీఆర్ లాంటి నాయకుడి చేతిలో అపరిమితమైన వనరులు ఉంటే చాలా చేస్తుండే. కానీ పరిమితమైన వనరులతో ఉన్నంతలో ఏడాదికి ఇన్ని వేలమందికి అని దళితబంధు పథకం తెచ్చినం. దానికి విపరీత అర్థాలు తీసి కొందరు చిల్లరగాళ్లు రాజకీయ లబ్ధి పొందొచ్చు. కానీ దళితబంధులాంటి పథకం ప్రవేశపెట్టినందుకు కేసీఆర్ సైనికుడిగా గర్వపడుతున్నా. వారికి సెల్యూట్ చేస్తున్నా. అంబేద్కర్ పేరువాడుకుని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని అడగాలి. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ పేరుతో దళితులకు రూ. 12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో చెప్పించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డిని అడుగుతున్నా రెండు బడ్జెట్లు- పెట్టినవ్. ఇంకెప్పుడిస్తవ్ అంబేద్కర్ అభయ హస్తం. రూ. 12 లక్షలు కాదుకదా రూ. 12 కూడా ఇవ్వడని అందరికీ అర్థమైపోయింది. డబుల్ బెడ్‌రూమ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రూ. 6 లక్ష ఇస్తానని చెప్పిండు. బాబాసాహెబ్ జయంతి సందర్భంగా నీ రూ. 6 లక్షల మాట ఏమైందని అడుగుతున్నా. ఖర్గే ఎక్కడున్నడు, రాహుల్ గాంధీ ఎక్కడున్నడు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో మీరు చెప్పిన కథలన్నీ ఏమైనయ్. ఎస్సీ, ఎస్టీలకు 28 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వాటా కలిపిస్తామని చెప్పారు.. ఇకెందుకు చేయలేదు రేవంత్ రెడ్డి?. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిన హామీ ఏమైంది?. ఎస్సీ, ఎస్టీలకు విద్యాజ్యోతిల పథకం కింద 10వ తరగతి పాస్ అయితే రూ. 10 వేలు, ఇంటర్ పాస్ అయితే రూ. 15 వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ. 25 వేలు, పీజీ చేస్తే లక్ష, పీహెచ్డీలు చేస్తే రూ. 5 లక్షలు ఇస్తామన్నారు.. ఏమైందని నేడు అడుగుతున్నా. రేవంత్ రెడ్డి దళిత సమాజానికి, ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మోదీ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వం. పేదలకు రూ. 2000 పెన్షన్ ఇస్తే, రుణమాఫీ చేస్తే, ఉచిత కరెంట్ ఇస్తే మోదీకి నచ్చదు కానీ రూ. 16.50 లక్షల కోట్లు- పెద్ద పెద్ద కార్పొరేట్లకు మాఫీ చేస్తే మోదీకి నచ్చుతుంది. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తుఫాన్ వేగంతో అధికారంలోకి వస్తుందని కేటీఆర్ అన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో రక్తమోడిన రోడ్లు

- వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి
- కడప జిల్లాలో ముగ్గురు..
- జనగామ జిల్లాలో ముగ్గురు దుర్మరణం

**జనగామ/కడప- నీలగిరివార్త :** తెలుగు రాష్ట్రాల్లో రోడ్లు రక్తమోడాయి. వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఒంటిమిట్ట నడింపల్లి వద్ద జీపు అతివేగంగా వచ్చి.. ఆర్టీసీ బస్సుతో పాటు పోలీస్ వాహనాన్ని ఢ కొట్టింది. ప్రమాదంలో జీపులో ఉన్న ముగ్గురు వ్యక్తులు ఘటన స్థలంలోనే మృతి చెందారు. మూడు వాహనాలు ఢీ కొని ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతి వైపు నుంచి మితిమీరిన వేగంతో వచ్చిన స్కార్పియో వాహనం.. ఆర్టీసీ బస్సు, పోలీసు రక్షక వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో స్కార్పియోలో ఉన్న ముగ్గురు వ్యక్తులు అక్కడిక్కడే మృతి చెందారు. మృతులను నంద్యాల జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన వారిగా గుర్తించారు. పోలీసు వాహనంలో ఉన్న కానిస్టేబుల్ రఘునాథరెడ్డితోపాటు- డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని కడప రిమ్స్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. స్కార్పియో వాహనం నుజ్జునుజ్జయింది. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఒంటిమిట్ట, రాజంపేటకు చెందిన పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని ప్రమాదంపై ఆరా తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే తెలంగాణలోని జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్టేషన్‌ఘనపూర్ మండలం రాఘవాపూర్ శివారు జాతీయ రహదారిపై లారీని వెనక నుంచి కారు ఢీకొట్టింది. ప్రమాద ధాటికి కారు నుజ్జునుజ్జయ్యింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. ఇద్దరికీ తీవ్రగాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వాహనదారులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ప్రమాద స్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. హనుమకొండ నుంచి హైదరాబాద్ కియా కారు వెళుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.




# పర్యావరణ విధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

మొదటిపేజీ తరువాయి..

తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నా యన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

మొదటిపేజీ తరువాయి..

లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రైతులు, రైతు కూలీలకు ఎకరాకు రూ. 12 వేలు ఆర్థిక భరోసాగా అందిస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించామని, భూమిపై హక్కుల కోసం భూభారతి పథకానికి శ్రీకారం చుట్టామని వివరించారు.

ఈ నిర్ణయాలు తెలంగాణలోని ఎస్సీ వర్గాలకు సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రగతిపథంలో ముందడుగు వేయడం అని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్‌కు ఘనంగా నివాళి

## పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :** భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దళిత సంఘాలు, పలువురు నేతలు అంబేద్కర్‌కు నివాళి అర్పించారు.



# తనయుడి క్షేమం కోసం తల్లి తలనీలాలు!

- శ్రీవారిని దర్శించుకున్న పవన్ సతీమణి
- కుమారుడికి ప్రాణాపాయం తప్పడంతో మొక్కులు

**తిరుమల- నీలగిరివార్త :** ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వేకువ జామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు ఆమెకు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆ తర్వాత అన్నా లెజినోవా అఖిలాండం వద్దకు చేరుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద తితిదే అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. తమ కుమారుడు మార్క్ శంకర్ అగ్ని ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో బయటపడటంతో అన్నా లెజినోవా శ్రీవారి దర్శనానికి వచ్చారు. ఆదివారం సాయంత్రమే ఆమె తిరుమలకు చేరుకున్నారు. స్థానిక గాయత్రీ నిలయంలో ఆమె బస చేశారు. క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ.. తొలుత ఆమె శ్రీభూవరాహస్వామి ఆలయం వద్దకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీపద్మావతి విచారణ కేంద్రం వద్ద ఉన్న కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. అన్యమతస్థురాలు కావడంతో మొదట అతిథిగృహంలో డిక్లరేషన్‌పై సంతకం చేశారు.

# ఇప్పటికిప్పుడు ఎన్నికలొస్తే అధికారం తమదే!

మొదటిపేజీ తరువాయి..

ఆరోపణలు, పరిపాలనా వైఫల్యాలు 2023 ఎన్నికల్లో ఓటమికి కారణంగా మారాయి ఐనప్పటికీ, బీఆర్ఎస్ ఇప్పటికీ రాష్ట్రంలో గట్టి పట్టు కలిగి ఉంది.

- **బీఆర్ఎస్ పార్టీకున్న బలాలు**

గ్రామీణ ప్రాంతాల్లో బలమైన కార్యకర్తల నెట్‌వర్క్.
కేసీఆర్, కేటీఆర్ లాంటి బలమైన నాయకత్వం.
గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు (రైతు బంధు, దళిత బంధు) ఇప్పటికీ ప్రజల మనసులో ఉన్నాయి.

- **బీఆర్ ఎస్ పార్టీ బలహీనతలు**

2024 లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవకపోవడం పార్టీ బలహీనతను చూపిస్తుంది. అవినీతి ఆరోపణలు, పార్టీ నుంచి కొందరు నాయకులు బయటకు వెళ్లడం. ప్రతిపక్షంగా ఉండి ప్రజల్లో సానుకూల ఇమేజ్‌ను తిరిగి నిర్మించుకోవడంలో సవాళ్లు.

- **ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై అసంతృప్తి**

కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్ లో అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆరు గ్యారంటీలు, ఉచిత బస్సు పథకం, రైతు రుణమాఫీ వంటి వాగ్దానాలను అమలు చేస్తోంది. అయితే, కొన్ని వాగ్దానాల అమలులో జాప్యం, ఆర్థిక సమస్యలు, ఉద్యోగ నియామకాలలో ఆలస్యం వంటి అంశాలపై ప్రజల్లో అసంతృప్తి కనిపిస్తోంది. ఈ అసంతృప్తిని బీఆర్ఎస్ తమ అవకాశంగా మలుచుకోవచ్చు.

- **ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ బలహీనతలు**

రైతు రుణమాఫీలో జాప్యం, నిరుద్యోగ సమస్యలు, గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాల అమలులో తడబాటు.

- **బీఆర్ఎస్ అమలుచేసే వ్యూహం**

ప్రభుత్వ వైఫల్యాల్ని ఎత్తిచూపడం, సోషల్ మీడియా, బహిరంగ సభల ద్వారా ప్రజలతో మళ్లీ అనుబంధం పెంచుకోవడం.

- **ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే!?**

ఇప్పటికిప్పుడు ఎన్నికలు అనేది ఊహాగానం మాత్రమే, కానీ ఫలితాలు అనేక అంశాలపై ఆధారపడతాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల అసంతృప్తి బీఆర్ఎస్‌కు కలిసొచ్చే అవకాశం ఉంది. అయితే, బీజేపీ బలపడుతున్న నేపథ్యంలో ఓట్ల చీలిక కూడా ఒక అంశం. కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్‌కు సవాళ్లుగా ఉన్నాయి. బీజేపీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో 8 సీట్లు గెలిచి తమ బలాన్ని చూపించింది. స్థానిక సమస్యలు,రైతు సమస్యలు, నిరుద్యోగం, అభివద్ధి పథకాలు ఓటర్ల నిర్ణయాన్ని ప్రభావితం చేస్తాయిజ కేటీఆర్ వ్యాఖ్యలో ఆత్మవిశ్వాసం కనిపిస్తున్నప్పటికీ, ఎన్నికల ఫలితాలు ప్రజల మనస్తత్వం, రాజకీయ సమీకరణలపై ఆధారపడతాయి. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాలంటే, ప్రజల్లో సానుకూల ఇమేజ్‌ను పునర్నిర్మించుకోవడం, ప్రభుత్వ వైఫల్యాలను సమర్థవంతంగా ఎత్తిచూపడం అవసరం.

# పథకాలను కొనసాగిస్తేనే అంబేద్కర్‌కు నివాళి

మొదటిపేజీ తరువాయి..

అప్పుడే అంబేద్కర్ కు నిజమైన నివాళి అని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న అవార్డు గ్రహిత డా. భీమ్ రావు అంబేద్కర్ 134 వ జయంతి నేడు. దీంతో దేశవ్యాప్తంగా ఉన్న రాజకీయ ప్రముఖులు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కేసీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నివాళులు అర్పిస్తూ ఓ ప్రకటనను విడుదల చేశారు.ఆ ప్రకటనలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ ఏర్పడిందని గుర్తు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ సాధ్యమైందన్నారు. అలాగే తెలంగాణ వచ్చిన తర్వాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బీఆర్ఎస్ పాలన కొనసాగించిన విషయం గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో దళిత బంధు, సహా అనేక పథకాలను అమలు చేశామని ఈ సందర్భంగా కేసీఆర్ గుర్తు చేశారు. కానీ నేటి కాంగ్రెస్ పాలనలో అణగారిన వర్గాలకు ఉపయోగపడే ఆ పథకాలను నిలుపు చేశారని ఇప్పటికైనా ఆ పథకాలు మొదలు పెట్టి కొనసాగించాలని అప్పుడే అంబేద్కర్ కు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని కేసీఆర్ తన ప్రకటనలో తెలిపారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

మంగళవారం 15-4-2025




## మార్కాపురంలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు





**మార్కాపురం , ఏప్రిల్ 14, నీలగిరి వార్త:**

భారత రాజ్యాంగ రూపకర్త,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మార్కాపురం పట్టణం కోర్టు సెంటరు, ఆర్టీసీ బస్టాండ్, వివిధ ప్రధాన కూడళ్ళ నందు గల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు రాజకీయ ప్రముఖులు,నాయకులు, ప్రజా సంఘాలు, బహుజనవాదులు, ఎస్సి,ఎస్టీ,బిసి, మైనారిటీస్ సంఘ నాయకులు, ఉద్యోగ సంఘాలు పాల్గొని ముందుగా పూల మాలలు వేసి జోహార్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నినాదాలతో ఘన నివాళులు అర్పించారు. 135వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉదయం 9 గంటల సమయం లో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం సమన్వయకర్త అన్నా రాంబాబు, మాజీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, షంషీర్ అలీ బేగ్, మున్సిపల్ చెర్మన్ బాల మురళి కృష్ణ, వైఎస్ఆర్సిపి నాయకులు. కౌన్సిలర్లు. పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మార్కాపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ న్యాయవాది సయ్యద్ జావీద్ అన్వర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, నూతలపాటి దేవరాజ్, జాహిర్, కోటినాయక్, షరీఫ్,శీలం రామకృష్ణ రెడ్డి, షేక్ ఇస్మాయిల్,జనసేన పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాధిక్, పేరూరి రమేష్, ఖాసీంవలి, పాపయ్య, షేక్ తాజ్ హుసేన్, చందు తదితరులు పాల్గొన్నారు.

## దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ వేడుకలు

మంత్రాలయం నియోజకవర్గంలో డాక్టర్ బి.ఆర్.బాబా సాహెబ్ 134వ జయంతి వేడుకలను ఏపీ ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ మరియు బాబు జగజీవన్ రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా బిఎస్ఎస్ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ బహుజన సమాజ్ పార్టీల ఆధ్వర్యంలో నియోజకవర్గం లో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ముందుగా తప్పెట్లు డబ్బులతో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటంతో ఊరేగింపుగా బయలుదేరి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జై భీమ్ అంటూ జోహార్లు తెలిపారు అనంతరం ఊరేగింపుగా సభా ప్రాంగణానికి చేరుకొని బిఎస్-ఎస్ రాష్ట్ర ప్రెసిడెంట్ రామతీర్థం అమరేష్ ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండెపోగుల నేపాల్ అంబేద్కర్ జగజ్జీవన్ రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆదోని టౌన్ ప్రెసిడెంట్ చిక్కం సుధాకర్ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బతుకమ్మ నరేంద్ర ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు డివిజన అధ్యక్షుడు సుమాల చార్లెస్ లు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత బడుగు బలహీన వర్గాల కోసం అణగారిన వర్గాల కోసం పోరాటం చేసి



ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ల కోసం భారత రాజ్యాంగాన్ని రచించి వారి అభివృద్ధికి అలుపెరగని పోరాటం చేశాడని వారు కొనియాడారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రాలయం సబ్ ఇన్స్పెక్టర్ శివాంజలి మాట్లాడుతూ యువతకు ఆయన ఆశయాలను వివరిస్తూ ప్రతి ఒక్కరూ కష్టపడి చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు తల్లిదండ్రులు కూడా వారి పిల్లలను కచ్చితంగా చదివించి వారిని ప్రోత్సహించి వారి మంచి భవిష్యత్తుకు బాటలు వేయాలని



వారు కోరారు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షుడు ఇమ్మానుయేలు కోసిగి మండలం అధ్యక్షుడు బజారప్ప శాంతి నూర్జ చిక్కం ప్రభాకర్ చిక్కం హేజ్జికిల్ చిక్కం రాజశేఖర్ చిక్కం సురేంద్ర పెద్దకడబూరు మండల అధ్యక్షుడు బొగ్గుల రాజకుమార్ బహుజన ఎమ్మినూరు కన్వీనర్ రవి ఇస్సాకు ఎల్లప్ప ఎమ్మార్పీఎస్ ఇమ్మానీలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ వరకాల యాదగిరికి అల్లూరి సీతారామరాజు స్మారక రక అవార్డు ప్రధానం







**నీలగిరి వార్త. హైదరాబాద్.**

ఏప్రిల్ 12 నవభారత్ నిర్మాణ సంఘం - పాలడుగు నాగయ్య కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి స్టేట్ బ్యూరో డిప్యూటీ చీఫ్ రిపోర్టర్ వరకాల యాదగిరి కి అల్లూరి సీతారామరాజు స్మారక పురస్కారాన్ని ప్రధానం చేశారు. రవీంద్రభారతిలో శనివారం సాయంత్రం ఏర్పాటైన కార్యక్రమంలో పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి చేతుల మీదుగా యాదగిరిని ఘనంగా సన్మానించి జ్ఞాపిక. నగదు పురస్కారంతో అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత వైమానిక దళ రిటైర్డ్ మేజర్ జనరల్ ఎం. శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మూడున్నర దశాబ్దాలుగా తెలుగు జర్నలిజం రంగంలో యాదగిరి అందిస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేసినట్టు పాలడుగు నాగయ్య కలాపీఠం.. నవభారత్ నిర్మాణ సంఘం ప్రతినిధులు తెలిపారు. విశ్వావసు ఉగాది వేడుకల సందర్భంగా తేటతెనుగు తెలుగు కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి తుమ్మ జనార్ధన్ కు పాలడుగు నాగయ్య స్మారక పురస్కారాన్ని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ స సామాజిక వేత్త డాక్టర్ ఎన్ కరుణాకర్ రెడ్డి, ప్రముఖ కవి విమర్శకులు



రామకృష్ణ చంద్రమౌళి, నవభారత నిర్మాణ సంఘం అధ్యక్షులు సూరే పల్లి రవి కుమార్, పాలడుగు కళాపీఠం అధ్యక్షురాలు , పాలడుగు సరోజినీ దేవి, అఖిలభారత పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు తుమ్మ సత్యనారాయణ. .తెలంగాణ రాష్ట్రపద్మశాలి సంఘం నాయకులు దొంతు ఆనందం కర్నాటి వేణు గోపాల్.. సచివాల యం బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తీరం దాసు యాదగిరి.. విశ్వహిందూ పరిషత్ ప్రాంత ప్రతినిధి శ్రీరామదాసు సత్యనారాయణ.. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవి సమ్మల్లో పాల్గొన్న కవులకు రచయితలకు జ్ఞాపిక ప్రశంసా పత్రాన్ని అందించి ఘనంగా సన్మానించారు.



## కమలా స్కూల్‌లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**మార్కాపురం, ఏప్రిల్ 14,నీలగిరివార్త ప్రతినిధి**

స్థానిక కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ గారి చిత్రపటానికి కమలాకాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎంపీ పుల్లయ్య గారు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం.పీ పుల్లయ్య గారు మాట్లాడుతూ భారతీయ సమాజానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శనీయమని భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక రాజ్యాంగంగా వర్ధిల్లడం వెనక అంబేద్కర్ గారి కృషి ఎంతో ఉందని కొనియాడారు.

## జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**మార్కాపురం, ఏప్రిల్ 14, నీలగిరి వార్త**

స్థానిక డాక్టర్. శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల లో ఎన్ ఎస్ ఎస్ మరియు ఎన్ సి సి యూనిట్ ఆధ్వర్యం లో భారత రాజ్యాంగ నిర్మాత, అంతర్జాతీయ మేధావి భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా సోమవారం కళాశాల ప్రాంగణం లో గల అంబేద్కర్ భవన్ నందు గల ఆ మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు మరియు డీన్ డాక్టర్ ఎం మస్తానయ్య , వివిధ విభాగాధిపతులు పూల మాల తో ఘనంగా నివాళులు అర్పించారు.కళాశాల సాంకేతిక సలహాదారు మరియు మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ తమ సందేశంలో సమ సమాజ స్వాప్నికుడు. దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న, డా.బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా వారికివే మా ఘన నివాళులు. అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరుగని కృషి సల్పిన సంఘ సంస్కర్త భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అని వారి ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు . అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అంబేద్కర్ లైఫ్ హిస్టరీ టాలెంట్ టెస్ట్ లో విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, ఐ టి ఐ ప్రిన్సిపల్ జోసఫ్,డాక్టర్ పి పి ఎస్ నాయక్,వై వీ ఆది సత్యనారాయణ,ఎన్ ఎస్ ఎస్ పి ఓ సురేష్ కుమార్, అనిల్,వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితోపాటు, వాలెంటీర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


## భారత రాజ్యాంగం ఉన్నంతకాలం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు చిరస్థాయి నిలచి ఉంటుంది

### - మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి

**మార్కాపురం, ఏప్రిల్ 14,నీలగిరి వార్త ప్రతినిధి:**



మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి. జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ మార్కాపురం నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటిగా మార్కాపురం పట్టణంలోని కంభం రోడ్ లో వేములకోట వద్ద ఉన్న నూతనంగా స్థాపించిన పగడాల లక్ష్మిరెడ్డి గారి హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భారతరత్న కీర్తిశేషులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకల సందర్భంగా మార్కాపురం మున్సిపాలిటీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బీసీ కార్పొరేషన్ సౌజన్యంతో స్వయం ఉపాధి నిమిత్తం మహిళలకు మార్కాపురం పట్టణంలోని 17 వ సచివాలయంలో ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడారు. మహిళల సాధికారికత పట్ల తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ప్రతి మహిళ స్వయం ఉపాధితో ఎదగడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలియజేశారు.అనంతరం పొదిలి మండల కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి తదనంతరం పొదిలి మండల కార్యాలయంలో 2024-2025 ఆర్థిక సంవత్సరమును గాను మంజూరైన కార్పొరేషన్ లోన్ లబ్ధిదారులకు సంబంధిత మంజూరు పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగం ఉన్నంతకాలం భారత ప్రజలు మరిచిపోరని భవిష్యత్ తరాలకు ఏమి అవసరమో ముందే అలోంచించి గుర్తించి రాజ్యాంగాన్ని రచించారని వారి దార్శనికత వచ్చే తరాలకు ఆదర్శప్రాయాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ తెలుగుదేశం నాయకులు, పొదిలి మండలం తెలుగుదేశం నాయకులు, కార్పొరేషన్ సబ్సిడీ లోన్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గోపన్ పల్లి చిన్న పెద్ద చెరువును పట్టించుకోరా?

**చెరువులలో చేరిన మురుగునీటితో చేపల మృత్యువాత**

**పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోని సిబ్బంది**

**మత్స్యకారుల జీవానాధారాన్ని దెబ్బతీస్తున్న సెవెరేజ్**

**-గోపనపల్లి ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్ శంకరి రాజు ముదిరాజ్**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

శేరిలింగంపల్లి మండలం గోపనపల్లి గ్రామంలోని సర్వే నెంబర్33లో గల చిన్న పెద్ద చెరువులో హెచ్ఎండిఎ నుంచి వస్తున్న సెవెరేజ్ మురుగునీరు కలవడంతో చేరువులోని చేపలు మృత్యువాత పడుతున్నాయని గోపనపల్లి ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్ శంకరి రాజు ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వారు పత్రిక సమావేశం సందర్భంగా మాట్లాడుతూ.. గోపన్ పల్లిలోని చిన్న పెద్ద చెరువులో చేపల పెంపకం చేపట్టి మత్స్య కారులు జీవనోపాధిని పొందు తున్నారని, గత కొంతకాలంగా హెచ్ఎండిఎ సెవెరేజ్ మురుగునీటిని నేరుగా చెరువులో వదులు తుండటంతో చేపలు మృత్యువాత పడుతున్నాయని తెలిపారు. ఇప్పటి వరకూ 25 కింటల్ చేపలు మృత్యు వాత పడ్డాయని పలుమార్లు హెచ్ఎండిఎ , హెచ్ఎండబ్లు ఎస్ బి అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని, తద్వారా చెరువులో చేరుతున్న డ్రైనేజీ వ్యర్థాలతో వేలాదిగా చేపలు చనిపోతున్నాయని వాపోయారు. మత్స్య కారులకు జీవనాధారమైన చేపలు మృతి చెందడం వల్ల మత్స్య కారుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సెవెరేజ్ మురుగునీరు చెరువులో కలవకుండా పైప్ లైన్ ను ఏర్పాటు చేసి అలుగు ద్వారా బయటకు పంపించే ప్రయత్నం చేయాలని కోరారు.

## దేశంలోని అట్టడుగు వర్గాలకు సమాన హక్కులు కల్పించిన మహనీయులు అంబేద్కర్: మధుయాష్కి గౌడ్

- **రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిది**
- **మధుయాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర**



ఎల్బీనగర్ నీలగిరి వార్త( ఏప్రిల్ 14):

భారత రాజ్యాంగ పరిరక్షణ కోసమై ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని లింగోజిగూడ డివిజన్ మసీద్ గల్లీలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఎల్బీనగర్ వార్డు కార్యాలయం సమీపంలోని పలు వీధులలో పాదయాత్ర చేపట్టి మహాత్మా గాంధీ గారి ఆలోచనల కొనసాగింపు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి రాజ్యాంగాన్ని పరిరక్షణ ఆవశ్యకతలను వివరించడం జరిగింది.

అనంతరం భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని ఎల్బీనగర్ లోని ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. హయత్ నగర్ చౌరస్తా, హన్మగల్ హయత్ నగర్, కొత్తపేట ఓల్డ్ విలేజ్ లలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు మధు యాష్కీ గౌడ్ హాజరై అంబేద్కర్ విగ్రహా లకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. హన్మగల్ హయత్ నగర్లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

యూత్ కాంగ్రెస్ ఎల్బీనగర్ ఉపాధ్యక్షులు సాయికుమార్ ఆధ్వర్యంలో కొత్తపేటలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ .. ఈ దేశానికి స్వాతంత్రం అందించిన మహాత్మా గాంధీ ఆశయాలను స్ఫూర్తిని ముందు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదంలో పడిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరులు పై ఉందన్నారు. రాజ్యాంగ రచనతో అంబేద్కర్ గారు అట్టడుగు వర్గాలకు సమాన హక్కులు కల్పించారని, కానీ భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాలరాయాలని ప్రస్తుత బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచే చర్యలు చేపడుతుందని విమర్శించారు.

అందుకే భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్న ప్రధాన లక్ష్యంతో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారు, రాహుల్ గాంధీ గార్లు దేశవ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలను నిర్వహించేందుకు పిలుపునిచ్చారన్నారు. అట్ట డుగు వర్గాల వారికి ఓటు హక్కుతో పాటు అన్ని రంగాల్లోనూ సమానహక్కు కల్పించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈరోజు నూతన వక్ఫ్ చట్టాన్ని తీసుకువచ్చి ఏ విధంగా రాజ్యాంగ ఉల్లంఘన కార్యక్రమాలు చేపడుతున్నారో తెలుస్తుందన్నారు..

మహాత్మ జ్యోతిబాపూలే, మహాత్మా గాంధీ , అంబేద్కర్ గారి ఆలోచనల మేరకే రాహుల్ గాంధీ గారు దేశంలో ఉన్న 90 శాతం మంది పేద వర్గాలకు.. సంపద, వనరుల్లో వాటా దక్కాలన్న లక్ష్యంతో దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలన్న డిమాండ్ తో పోరాటం చేస్తున్నారన్నారు.

రాహుల్ గాంధీ గారి ఆలోచనలు సూచనలు కనుగుణంగా రాష్ట్రంలోని తమ రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా కుల గణన చేపట్టి అన్ని రంగాల్లో అవకాశాలు, అభివృద్ధి ఫలాలను పంచేందుకు కార్యచరణతో ముందుకు వెళ్తుందన్నారు.

అట్టడుగు వర్గాలకు చట్టసభలలో జనాభాకు తగ్గట్లుగా అవకాశాలు లభించడం లేదన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే, అంబేద్కర్ ,జగ్జీవన్ రామ్ లాంటి మహా నాయకుల జయం తులు వర్ధంతిలే నిర్వహించకుండా .. ఆ మహనీయుల ఆశ యాలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రాజ కీయ రంగంతోపాటు అన్ని రంగాల్లోనూ అవకాశాలు లభిం చేందుకు రాజకీయ నేతలు, పార్టీలు ఆలోచన చేయాల్సిన అవ సరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి , రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ , సీనియర్ నేత ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ , కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , సుజాత నాయక్ , టీపీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ , మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్ , డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్ , శ్రీపాల్ రెడ్డి , కుట్ల నరసింహ యాదవ్ , వేణుగోపాల్ యాదవ్ , బుద్దా సత్య నారాయణ , శశిధర్ రెడ్డి , చెన్న గోని రవీందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి , నేలపాటి రామారావు, గణేష్ నాయక్ గారు, మాజీ కౌన్సిలర్లు మల్లారపు శాలిని, ప్రేమ్నాద్ మహిళా నాయకురాళ్ళు అక్కనపల్లి రాజేశ్వరి, భాను, శశిధర్ రెడ్డి, ఖదీర్ , యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి సాయి నికేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, రఘు మా రెడ్డి, తోకటి కిరణ్, దుర్గా రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినయ్ పటేల్, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ షాకీర్, చెరుకు భవాని చెరుకు చిరంజీవి, రెంటాల కృష్ణ, కారుకొండ శివ, రమణాచారి , కందికంటి శ్రీధర్ గౌడ్, బొంగు వెంకటేష్ గౌడ్ , రమేష్ నాయక్ , పల్స శ్రీధర్ గౌడ్ , జానీ బాయ్, తదితరులు పాల్గొన్నారు.

## గల్లీ గల్లీలో జయంతిని ఘనంగా జరిపిన యం సి పి ఐ (యు)నాయకులు



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

యం సి పి ఐ (యు) మియాపూర్ డివిజన్ ఆధ్వర్యంలో నడిగడ్డ తండా, ముజఫర్ అహమ్మద్ నగర్ లో రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్134వ జయంతిని యం సి పి ఐ (యు)మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, సహాయ కార్యదర్శి పల్లె మురళి, ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారులి. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితాన్ని దళితుల అభ్యున్నతి కోసం,మనుధర్మాన్ని తుద ముట్టించడం కోసం,సమాజంలో దళితులు గౌరవంగా బ్రతకడం కోసం,ఆర్థికంగా, రాజకీయంగా,సామాజికంగా ఎదగడం కోసం అంకితం చేశాడని, రాజ్యాంగంలో ఎన్నో హక్కులు పొందుపర్చడాని,అగ్రవర్ణాలపై ఆయన ఎన్నో పోరాటాలు జరిపాడని, గుడిమెట్లు,బడిమెట్లు ఎక్కే వీలు కల్పించాడని,మనిషిని మనిషిగా చూడని మనుధర్మ శాస్త్రాన్ని మంటల్లో కలిపాడని,బహుజన రాజ్యం రావాలని కలలు కన్నాడని,హిందు మతాన్ని బౌద్ధమతాన్ని స్వీకరించాడని,సమాన హక్కులు ప్రతిమనిషికి అందించాలని కోరాడని, ఈ దేశంలో అంటరానితనం పోవాలని అహర్నిశలు కృషి చేశాడని,ఆ మహనీయుని స్ఫూర్తితో ఆయన ఆశయ బాటలో పయనించాలని,ఈ దేశంలో లాల్ నీల్ జెండాలను ఏకం చేసి మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలుచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోయం సి పి ఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ జిల్లా నాయకులు అంగడి పుష్ప, యార్లగడ్డ రాంబాబు, మియాపూర్ డివిజన్ నాయకులు, శివాని, యం డి సుల్తానా బేగం, డి నర్సింహా,మధుసూదన్,రజియా బేగం, దేవేందర్, రాములు, శ్రీకాంత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ ఆశయసాధన కోసం స్వచ్ఛ ఆటో కార్మికుల కృషి: చైర్మన్ ఎత్తిరి గోపి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

భారత రాజ్యాంగం సృష్టి కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు జీహెచ్ఎంసీ స్వచ్ఛ అటో టిప్పర్స్ రిక్షా డ్రైవర్స్ యూనియన్ నేతలు, కార్మికులు ఘనంగా నిర్వహించారు.

జగద్గిరిగుట్ట వెంకటేశ్వర కాలనీలో గల జీహెచ్ఎంసీ స్వచ్ఛ అటో టిప్పర్స్ రిక్షా డ్రైవర్స్ యూనియన్ కార్యాలయం,బాలానగర్ డంపింగ్ యార్డ్,తదితర డంపింగ్ యార్డ్ లో వద్ద ఆయా ప్రాంత నేతలు, కార్మికులు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అలాగే బాలానగర్ డంపింగ్ యార్డు కార్మికులు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ స్వచ్ఛ అటో టిప్పర్స్ రిక్షా డ్రైవర్స్ యూనియన్ జేఏసీ చైర్మన్ ఎత్తిరి గోపి, ప్రైవేటు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న నిజాంపేట్ వైస్ చైర్మన్ డబ్బాల మల్లికార్జున, రామకృష్ణ, తిరుపతయ్య, శేఖర్,ఆది,సూరి, రామాంజనేయులు, దేవా,ఈశ్వర్,చెక్క రాజు, పాల్గొన్నారు.

ఇదిలాఉండగా బాలానగర్ డంపింగ్ యార్డ్ వద్ద అన్నదాన కార్యక్రమంతో పాటు జెండా ఆవిష్కరణ కూడా నేతలు చేసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా చైర్మన్ ఎత్తిరి గోపి, అధ్యక్షుడు చెవిటి వెంకన్న మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం మా కార్మికులను కృషి చేస్తున్నారని,తామంతా అంబేద్కర్ కన్న కలల నెరవేర్చే దృక్పథంతో అడుగులు వేస్తున్నామని అనేక విషయాలు వెల్లడించారు. అంబేద్కర్ రాజ్యాంగం వలని తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని,ఇంకా ఆయప ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. అంబేద్కర్ అమర్ హై,సాదిద్దాం సాదిద్దాం అంబేద్కర్ ఆశయాలు సాదిద్దాం అంటు వారందరు నినాదాలు ఈ చేశారు



## చందానగర్ నూతన సీఐకి శుభాకాంక్షలు తెలిపిన గుర్ల తిరుమలేష్



శేరిలింగంపల్లి, నీలగిరి వార్త ప్రతినిధి

చందానగర్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలను స్వీకరించి నటువంటి సుంకరి విజయ్ ని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్.లక్ష్మీనారాయణ. నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి



ఎల్బీనగర్ నీలగిరి వార్త (ఏప్రిల్ 14):

భారత రాజ్యాంగ పితామహుడు డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సోమవారం ఎల్.బి.నగర్ లోని కామినేని కూడలి వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పిగా,ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, విఖ్యాతుడైన అంబేద్కర్ గారికి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వడం అభినందనీయం అని అన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి





హయత్ నగర్ నీలగిరి వార్త (ఏప్రిల్ 14):

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని హయత్ నగర్ బస్టాండు సమీపంలో , హన్నగల్ హయత్ నగర్ లోని మహానీయడి విగ్రహాల కు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించిన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి , సామాన్య ప్రజల హక్కులు వాటి సాధనకు అవ సరమైన ఎన్నో విలువైన అంశాలను పొందుపరిచి దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన గొప్ప నేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన చూపిన బాటలో నడవాలని వారు తెలపడం జరిగింది అనంతరం రాజ్యాంగ పీఠిక ప్రజలచే వారు పలికించారు. ఈ కార్యక్రమంలో పలు దళిత సంఘాల నాయకులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## ఉగాది పురస్కారాన్ని అందుకున్న గిలకత్తుల శ్రీనివాస్

**సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్ వి రమణ చేతులమీదుగా అవార్డుల స్వీకరణ**


హైదరాబాద్ నీలగిరి వార్త :


విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల ఉత్తమ జర్నలిస్టుల అవార్డులు 2024 - 2025 ప్రధానం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుప్రీంకోర్టు 48 వ మాజీ చీఫ్ జస్టిస్ ఎన్ వి రమణ హాజరైనారు. ఈ సందర్భంగా ఎన్ వి రమణ మాట్లాడుతూ ఒకప్పుడు నేను కూడా పత్రికా విలేకరిగా పని చేశాను, తాను జర్నలిస్టుగా పనిచేసిన రోజులను వారు నెమరు వేసుకున్నారు. విలువలతో కూడిన పాత్రికేయులకు సమాజంలో ఎప్పటికీ గౌరవం ఉంటుందని వారు అన్నారు. పాత్రికేయ రంగంలో ఉన్న అపోహలను తొలగించవలసిన అవసరం మన అందరి పైన ఉందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. నిజాలను నిక్కచ్చిగా, నిర్భయంగా రాయగలిగినప్పుడే పాత్రికేయులకు సమాజంలో ఒక మంచి గుర్తింపు లభిస్తుందని వారు తెలియజేశారు. వివిధ రంగాలలో ఉగాది ఉత్తమ అవార్డును అందుకున్న పాత్రికేయ మిత్రులందరికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



ఉగాది అవార్డును అందుకున్న గిలకత్తుల శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో ఉత్తమ జర్నలిస్టులుగా గుర్తించి అవార్డులను ఎంపిక చేసిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డుతో పత్రికా రంగంలో ఎంతో ఉత్సాహంగా పనిచేయడానికి ఉపయోగపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. గిలకత్తుల శ్రీనివాస్ ను మెమెంటో, ప్రశంసా పత్రం, రూ. 5000/- నగదు బహుమతి, శాలువాతో సత్కరించారు. అవార్డు అందుకున్న శ్రీనివాసును, గడ్డం సత్యనారాయణ, బంధువులు, మిత్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాజ్యాంగ నేత అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకోవాలి





**- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

తాండూరు / ఏప్రిల్ 14 :

అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. భారత రాజ్యంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గజయంతి సందర్భంగా తాండూర్ పట్టణంలోని అంబేద్కర్ పార్క్ లో గల అంబేద్కర్ విగ్రహనికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రపంచ దేశాల్లో ప్రఖ్యాతిగాంచిన గొప్ప గొప్ప యూనివర్సిటీల్లో విద్యను అభ్యసించి విద్యావేత్తగా ఇతర విదేశాల్లో తాను విశాలవంతమైన జీవితం గడుపుతూ, ఎంతో సంపద సంపాదించే అవకాశం ఉన్న ఏ ఒక్క రోజు కూడా అంబేద్కర్ తన జీవితం, సంపద గురించి ఆలోచించలేదని అన్నారు. అంబేద్కర్ ఆ రోజు ఆ విధంగా ఆలోచించాడు కాబట్టే ఈ రోజు భారతదేశం అనేది ప్రపంచదేశాల్లో అత్యంత శక్తివంతమైన దేశాల్లో ఒక్కటిగా గుర్తింపు లభించిందన్నారు. అనంతరం సంపక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, అబ్దుల్ రాహుఫ్, అబీబ్ లాల, ప్రభాకర్ గౌడ్, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత ప్రతి ఒక్కరికి ఆదర్శం

**- అందరివాడు డాక్టర్ అంబేద్కర్**

**- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**



తాండూరు / ఏప్రిల్ 14 :

రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచారని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. సోమవారం బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా తాండూరు, యాలాల మండల దేవనూరు గ్రామంలో డాక్టర్ అంబేద్కర్ ,శివాజీ మహారాజ్ విగ్రహాలను ఆవిష్కరించారు. అ నంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్ని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ తరా లకు ఆదర్శంగా నిలవాలన్నారు. దళిత సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, బీ ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్



నీలగిరి వార్త కొండమల్లేపల్లి:
పేద ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నింపిన మహనీయులు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అని ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ అన్నారు. సోమవారం రోజున అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ మరియు కొండమల్లేపల్లి హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. నిర్వహించిన రక్తదాన శిబిరంలో లక్ష్మణ్ నాయక్ రామావత్ రాము రక్తం దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం లేని కృషిచేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ గారు అని అన్నారు ఈ సమాజంలో కులం మతం లేదు మనుషుల మందరం ఒక్కటే అని అంటరానితనాన్ని ఎదిరించి కులము అనే పదాన్ని కూకటి వెల్లతో పెకిలించిన మహానీయుడు అంబేద్కర్ గారు అని అన్నారు. ఈ దేశంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వాళ్లకు రిజర్వేషన్ కల్పించి ఉన్నంత స్థాయికి చేర్చిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ గారు అని అన్నారు. ఈ భారత దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని అందరికీ ఓటు హక్కు కల్పించి ఈ ప్రజాస్వామ్యంలో అందరం సమానమే అని చాటి చెప్పిన మహానేత అంబేద్కర్ గారు అని కొనియాడారు. వారి యొక్క జయంతి సందర్భంగా నేటి తరం యువత విద్యార్థులు ఎలాంటి అసమానతలు లేకుండా అంబేద్కర్ గారి యొక్క ఆశయాల కోసం వారు కన్న కలల కోసం ముందుకు నడవాలని అలాగే రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రక్త దానం చేయండి ప్రాణ దాతలు కండి అని ఈ సందర్భంగా వారు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు.

# ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



నీలగిరివార్త, కొండమల్లేపల్లి:
జై భీమ్, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కొండమల్లేపల్లి మండల ఎం ఆర్పి ఎస్ అధ్యక్షులు ఎదుల ఎల్లయ్య గారి ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను కొండమల్లేపల్లిలో ఘనంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించి వెనుకబడిన వర్గాల కోసం పరితపించిన మహానుభావుడు అని, ఎస్సీ ఎస్టీ బీసీ మరియు వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు అందుగుల లింగయ్య మాదిగ, వసుకుల బక్కలయ్య మాదిగ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి స్వీటు దాత, మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, చందు నాయక్, సాలయ్య మండల ఉపాధ్యక్షులు, వివిధ గ్రామాల అధ్యక్షులుశ్రీను,కృష్ణయ్య,సీతయ్య,యాదన్న, రాములన్న, ముత్యాలు, వెంకటేష, వెంకటయ్య, శ్రీను,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి




దేవరకొండ నీలగిరి వార్త
రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితో ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సోమవారం నాడు పల్లా పర్వత్ రెడ్డి భవన్ కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు,మండల కార్యదర్శులు తూ%శీ% బుచ్చిరెడ్డి,ఎండి మైనోద్దీన్,శ్రీరామదాసు కనకచారి, ఉప్పునూతల వెంకటయ్య, కుంభం జయరాములు,పోలె వెంకటయ్య, గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి,బొమ్ము అచ్చయ్య, నూనె రామస్వామి,వలమల్ల ఆంజనేయులు,నాయకులు యాసాని పాండురంగరెడ్డి, జూలూరి వెంకట్రాములు, నూనె వెంకటేశ్వర్లు,కిన్నెర యాదయ్య,కిన్నెర భారీములు, పల్లె భారీములు, వి బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేసవి గొడుగు పంపిణీ

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ పట్టణంలోని బస్ డిపో ఎదురుగా చెప్పులు కుట్టే అంకురి పెద్ద వీరయ్య కు దేవరకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ ఆధ్వర్యంలో అంబేద్కర్ జన్మదిన పురస్కరించుకొని గొడుగును అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ మహాత్ముని జన్మదినం సందర్భంగా గొడుగును అందించామని తెలిపారు. కుల పునాదుల మీద ఒక జాతిని గాని నీతిని గాని నిర్మించలేము అంటూ కుల నిర్మూలలకై నడుము కట్టి నడిపించిన నాయకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ చీదెళ్ళ వెంకటేశ్వర్లు వనం శ్రీనివాస్ గోవిందు కొండయ్య ఎస్. రాము చౌహాన్ లో ఉన్నారు.

# అలుపెరుగని పోరాట యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

దేవరకొండ నీలగిరి వార్త
అలుపెరుగని పోరాట యోధుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ 134వ జయంతినీ పురస్కరించుకొని నేడు దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో జయంతోత్సవాలు నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్ఐసి సీనియర్ బ్రాంచి మేనేజర్ శ్రీ రాము చౌహాన్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నేడు అమలులో కి రావడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాలకు చెందాల్సిన హక్కులను అమలు చేయటం ఎంతో ఆనందంగా ఉందని, రాజ్యాంగంలో పొందుపరిచిన విశేష అధికారాలను అమలు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆల్ ఇండియా లియాఫీ సెంట్రల్ సెక్రటరీ మెంబర్ గాజుల రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు ఎప్పుడు కూడా ప్రైవేట్ పరం కావద్దని, ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని రాజ్యాంగంలో ఎప్పుడో పొందు పరిచారని, కానీ నేడు పాలక ప్రభుత్వము దానిని అమలు చేయకపోవడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన



వ్యక్తం చేశారు. రాజ్యాంగపరంగా ఇన్సూరెన్స్ రంగంలో ఏజెంట్లుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి కనీస హక్కులు కల్పించాల్సిన బాధ్యత ఎల్ఐసి వర్తింపచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్స్ ఏ. లక్ష్మయ్య, శివలాల్ తో పాటు పలువురు ఏజెంట్లు, కార్యాలయ సిబ్బంది ఆంజనేయులు పరమేశు, శ్రీనివాస్, సంధ్యారాణి, ఫహీం ,గణేష్, నరసింహ, సతీష్ తదితరులు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘనంగా నివాళులర్పించారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు







నీలగిరి వార్త, సూర్యాపేట:-
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు,బాధ్యతలను,పదవులను పొందగలుగుతున్నారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద శాసనసభ్యులు జగదీష్ రెడ్డి మందుల సామేల్ సంఘ నాయకులు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఉంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ వల్లనే అందరికి విద్యాతో పాటు సమాన హక్కులు ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి అని అన్నారు. సమాన విద్య , సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసినవే అని తెలిపారు. దేశంలో, ప్రపంచంలో ఎటువైపు చూసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్కు కనిపిస్తుందన్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా డ్రాఫ్టింగ్ కమిటీని రూపొందించడమే కాకుండా, ప్రాథమిక హక్కులు, సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని 1950, జనవరి 26 నుండి పూర్ణ రూపుకు తీసుకువచ్చారని అన్నారు .
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి పోర్టల్ ను ఈరోజు నుండే అమలులోకి తీసుకురానుందని, ఈరోజు చరిత్రలో నిలిచిపోయే రోజని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని, దాని ప్రకారమే మనందరం ముందుకెళ్తున్నామని అన్నారు. నిమ్న కులంలో పుట్టి అనేక అవమానాలకు గురై ,చదువు నేర్చుకుని ప్రపంచ మేధావిగా నిలబడ్డారన్నారు. ప్రపంచంలోనే అనేక రాజ్యాంగాలను చదివి దేశ రాజ్యాంగాన్ని రచించారని, ఎస్సీ, ఎస్టీ ,బీసీ హక్కులను రూపొందించడం కోసం ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు.
సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే దేశానికి శ్రీరామరక్షా అని మనం ఈతకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని శాసనసభ్యులు తెలిపారు అనంతరం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణంగానే మనందరం ఇక్కడ సమీకరణమయ్యామని దేశంలో జరిగే ప్రగతి సూచికలు రాజ్యాంగం లో పొందుపరిచిన ప్రకారమే జరుగుతున్నాయన్నారురాజ్యాంగం కల్పించిన హక్కుల తోటే ప్రజాప్రతినిధి స్థాయికి ఎదిగానని బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఎంతో కృషి చేశానని నేటి యువత అంబేద్కర్ ఆశయాలను ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని ఎక్కడైనా సరే విద్యార్థులు చదువుపై ఆసక్తి ఉండి చదువుకోలేని పిల్లలను ప్రతి సంవత్సరం హాస్టల్లో చేర్పించి చదివిస్తున్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. జిల్లా ఎస్పి నరసింహ ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన బాటలో నేటి యువత పయనించాలని అన్నారు.
అనంతరం పలు సంఘాల నాయకులు బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని అందరం ముందుకు నడవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఎస్సీ అభివృద్ధి అధికారి లత డిటిడిఓ శంకర్ డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం డి ఆర్ డి ఏ పి డి వివిఅప్పారావు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్ టీఎన్జీవో సెక్రెటరీ దున్న శ్యామ్ వివిధ సంఘాల నాయకులు చిన్న శ్రీరాములు, తప్పెట్ల శ్రీరాములు, అంజాద్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త
నియోజకవర్గ కేంద్రమైన దేవరకొండ పట్టణంలోని భారతీయ జీవిత బీమా కార్యాలయంలో ఎల్ఐసి ఆఫ్ ఇండియా సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్.రాముచౌహాన్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కుల పునాదుల మీద ఒక జాతిని గానీ నీతిని గానీ నిర్మించలేము అంటూ కుల నిర్మూలనకై నడుం కట్టి, నాటి సమాజాన్ని నడిపించిన నిస్వార్థ నాయకుడు అంబేద్కర్ అన్నారు. "నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు, జనం కోసం జీవిస్తే జనం గుండెల్లో జీవిస్తావు" అంటూ జనం గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన నిజమైన జనహృదయ నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.
నేడు ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన వేసిన అసమాన్యమైన మార్గంలో నడవడమే భారతీయులుగా మనం ఆయనకర్పించే నిజమైన ఘన నివాళి అని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లియాఫీ ఆల్ ఇండియా నాయకులు గాజుల రాజేష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వసుకుల సత్యనారాయణ, సీనియర్ ఏజెంట్లు అనుపటి లక్ష్మయ్య, శివ లాల్, యల్.యాదయ్య, ఐ సి ఈ యు దేవరకొండ బ్రాంచ్ ఉపాధ్యక్షులు కామ్రేడ్ జే. ఆంజనేయులు, ట్రెజరర్ చిలుకూరి పరమేశం, ఐ సి ఈ యు సీనియర్ కామ్రేడ్లు వి.శ్రీనివాసులు, కామ్రేడ్ పి సంధ్యారాణి, మహమ్మద్ ఫహీమ్, గణేష్ ,రాము, సతీష్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

దేవరకొండ నీలగిరి వార్త
భారత స్వాతంత్ర సమరయోధుడు రాజ్యాంగ నిర్మాత దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం బస్టాండ్ వద్ద విగ్రహానికి లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు సైతం అంబేద్కర్ గొప్ప విషయం అని తెలిపారు రాజ్యాంగాన్ని రచించడంలో అంబేద్కర్ ప్రపంచ దేశాలకు సైతం మన ప్రజాస్వామ్యం రాజ్యాంగం కీర్తింపబడుతుందని తెలిపారు అపర మేధావి జ్ఞాని న్యాయ కోవిదులు అయిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, నీల బుచ్చయ్య, చీదెళ్ళ వెంకటేశ్వర్లు, వనం శ్రీనివాసులు, ఎస్ . రాము చౌహాన్, గోవిందు కొండయ్య ,కుంచకూరి లక్ష్మణ్, నీల రవికుమార్,



కొండూరు ఆంజనేయులు, కర్నాటి గోవర్ధన్ ,సముద్రాల ఆనంద్, దినేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి

నీలగిరివార్త /ఏప్రిల్ 14/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్
భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాలను వేములపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు పూటల అనిల్ మొదటగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడ పుట్టల అనిల్ కేక్ కట్ చేశారు, ఊరు ఊరంతా కోలాట ప్రదర్శనలతో డీజే పాటలతో సుమారు రెండు కిలోమీటర్ల వరకు అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం కుల నిర్మూలన సాధిస్తాం అంటూ నినాదాలు చేశారు, ఈ కార్యక్రమంలో ఎస్సై డి. వెంకటేశ్వర్లు ఏఈఓ నితిన్ నాయక్, పి ఎసిఎస్ చైర్మన్ జడ రాములు, బిఎస్పీ మిర్యాల గూడ ని యోజక వర్గం ఇన్చా ర్జి పుట్టల దినేష్,



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుట్టల కురుపయ్య, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టల శ్రీనివాస్, బొంగర్ల వినోద్, పు ట్టల పెద్ద వెంకన్న,మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య , పుట్టల శ్రీనివాస్ అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు పుట్టలగిరి పగడాల నాగయ్య చంటి, పుట్టల రేవంత్, అంబేద్కర్ అభిమానులు ఆశయ సాధకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన మిర్యాలగూడ ప్రాంతీయ వైద్యశాల సిబ్బంది



నీలగిరి వార్త /ఏప్రిల్ 14/ నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్
డా: బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ప్రాంతీయ వైద్యశాల మిర్యాలగూడ స్టాఫ్ ఆధ్వర్యంలో స్థానిక మిర్యాలగూడలోని రామచంద్రగూడెం వై జంక్షన్ వద్ద డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది, ఆయన రాసిన రాజ్యాంగం ప్రాముఖ్యత గురించి, వాటి నుండి పొందిన హక్కుల గురించి గుర్తు చేసుకున్నారు ఇట్టి కార్యక్రమంలో భాగంలో మిర్యాలగూడ ప్రాంతీయ హాస్పిటల్ స్టాఫ్ వల్లపుదాస్ శ్రవణ్ , పవన్,సోమయ్య,మహేష్ ,సందీప్, మరియు తదిరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు

దేవరకొండ నీలగిరి వార్త



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని దేవరకొండ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి సోమవారం డిండి ఎంఈఓ గోప్య నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరం మేధావి స్వాతంత్ర సమరయోధుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని అన్నారు. ఆయనని భారతదేశంతో పాటు ప్రపంచ దేశం సైతం కీర్తిస్తున్నాయని తెలిపారు. అంతటి మహానుభావుడు భారతీయుడు కావడం మనందరికీ గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు



దేవరకొండ నీలగిరి వార్త
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షులు తడకమల్ల భిక్షమయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా మాట్లాడుతూ నేడు ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన చేసిన అసమాన్యమైన మార్గంలో నడవడమే భారతీయులుగా మనం ఆయనకు కరిపించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్తాఫ్ తదితరులు ఉన్నారు.

# మున్సిపాలిటీలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



దేవరకొండ నీలగిరి వార్త
అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నేడు అమలులోకి రావడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాలకు చెందాల్సిన హక్కులను అమలు చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ జాయింట్ సెక్రెటరీ సురిగి శంకర్ శానిటరీ ఇన్స్పెక్టర్ అన్నారు . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన పురస్కరించుకొని మునిసిపల్ కార్యాలయంలో కార్మికులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి



దేవరకొండ నీలగిరి వార్త
డాక్టర్ బి. ఆర్. అంబెద్కర్ జయంతి సందర్భంగా సోమవారం మునిసిపల్ కార్యాలయం నందు మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్ చేతుల మీదుగా పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్. రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్, సీనియర్ అసిస్టెంట్ రాకేష్, జు. అసిస్టెంట్ కవిత, వార్డు ఆఫీసర్లు శంకర్, రాజేంద్రప్రసాద్, మనోహర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సక్రు నాయక్, మునిసిపల్ సిబ్బంది రవికుమార్, శరత్, మెప్మా ఆర్. పిలు సరిత, శ్రావణి పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు గడువు తేదీని పొడిగించాలని కోరినా పల్లపు లక్ష్మణ్

నీల గిరి వార్త భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో



కొత్తగూడెం నందు జరిగిన 134 వ అంబేద్కర్ జన్మదిన వేడుకల లో సందర్భంగా మాజీ కౌన్సిలర్ మరియు బీసీ సంఘం ఉప.అధ్యక్షుడు పల్లపు లక్ష్మణ్ మాట్లాడుతూ దళితు బహుజన వర్గాల ఆశాజ్యోతి న్యాయకోవిధులు భారత రాజ్యంగా నిర్మాత భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా యావత్ భారత దేశానిక ఆ మాహు నియుని సేవలకు స్మరించుకుంటూ ఘనంగా నివాళ్లు అర్పించు కుందం అదే విధముగా విద్యార్థి లోకానికి రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు గడువు తేదీని పొడిగించాల ని విద్యార్థుల బౌ షెత్ దృష్టిలో పెట్టుకొని నిరుజ్యాగం నిర్మూలించాలని ప్రభుత్వని కోరుతూ ప్రస్తుతం ఏదైతే హామీలు ఇచ్చారో వాటిని అమలు చేయాలని ఆయన ప్రభుత్వంను కోరారు అంబేద్కర్ జన్మదిన వేడుకల లో పులా మాలలా తో ఘనంగా నివాళ్లు అర్పించైనా వారిలో పట్టణం అధ్యక్షుడు ఎం ఎ.రజాక్ కాసుల వెంకట.మాడ శ్రీరాములు పెద్దలు సామంతుల.శంకర్ మోరే రమేష్ ఈ సందర్భంగా పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటటమే పరవావది అని ఆచరించి చూపిన మానవతావాది వనజీవి రామయ్య

**భద్రాచలం శాసనసభ్యులు డా.తెల్లం వెంకట్రావు**



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఈరోజు శ్రీ అభయాంజనేయ స్వామి పార్క్ లో జరిగిన వనజీవి రామయ్య సంతాప సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మొక్కలు నాటటమే పర్యావరణ పరిరక్షణగా భవించటమే కాక, తన జీవితం మొత్తం విత్తనాలు సేకరించటం, మొక్కలు నాటటానికే వినియోగించిన, పద్మశ్రీ అవార్డు గ్రహీత, వనజీవి అనే సార్ధక నామదేయులు దరిపల్లి రామయ్య గురించి ఎంత మాట్లాడిన తక్కువేనని, వారు నేటితరం, భవిష్యత్తు తరం వారికి ఆదర్శప్రాయులని, అటువంటి ఆదర్శాలను పుణికిపుచ్చుకున్న గ్రీన్ భద్రాద్రి వారి సేవలు కూడా ఆదర్శనీయమని, భవిష్యత్తు మనవ మనుగడ కేవలం పర్యావరణ పరిరక్షణ మీదే ఆదరపడి ఉందని, అటువంటి పర్యావరణాన్ని ప్లాస్టిక్ నిషేధం, మొక్కలు పెంపకం, ఇంకుడు గుంటలపై అవగాహన వంటి కార్యక్రమాలపై గ్రీన్ భద్రాద్రి వారు మరింత కృషి సర్పాలని మీకు మా యొక్క సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేసారు. అనంతరం రామయ్య స్మారకార్ధం మొక్కలు నాటటం జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు, సభాధ్యక్షులు యేగి సూర్య నారాయణ, గ్రీన్ భద్రాద్రి ఫౌండర్ బొలిశెట్టి రంగారావు, అధ్యక్షులు ఆకిశెట్టి ఉమా శంకర్ నాయుడు, గౌరవాధ్యక్షులు %+.వా%. శంకర్, పల్లింటి దేశప్ప, డాక్టర్ గోళ్ళ భూపతి రావు, కామిశెట్టి కృష్ణార్జునరావు, భీమవరపు వెంకట రెడ్డి, %వా%. వెంకటేశ్వరరావు, శ్రీరంగం సంపత్, డా. కృష్ణ ప్రసాద్, లాయర్ పామరాజు తిరుమలరావు, గంగాధర వీరయ్య, బందారు తిలక్, %ణ=వా% శోభన్, గంగా భారతి, రాణి, అమరగిరి వెంకటేశ్వర్లు, విజయ్ గోపాల్, మల్లాడ శ్రీధర్, ఖాదర్ పాషా, సిరికి రవి, కంచెర్ల లిఖిత్, కంచెర్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



ముదిగొండ, నీలగిరి వార్త ఏప్రిల్ 14:

ముదిగొండ మండలంలోని అంబేద్కర్ సెంటర్లో భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో చెరుకుపల్లి బిక్షం, కొత్తపల్లి నాగార్జున, తోట రామారావు, పంది శీను, జిల్లా అనిల్ కుమార్ రెడ్డి, పొంగు నాగేశ్వరరావు, చిన్నపాక దుర్గ తదితరులు పాల్గొన్నారు.డా. అంబేద్కర్ అందించిన సేవలను వారు స్మరించుకుంటూ, ఆయన సిద్ధాంతాలు మరియు ఆలోచనలు నేటి యువతలోకి చేరవలసిన అవసరాన్ని గుర్తుచేశారు. సమాజంలో సమానత్వం, న్యాయం, బహుళత్వం కోసం ఆయన సాగించిన పోరాటం ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.అనంతరం డా. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగిసింది.సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిన అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాల్గొన్న నేతలు పిలుపునిచ్చారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల నీలగిరి వార్త.

సోమవారం పరకాల వ్యవసాయ మార్కెట్ నందు పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని,కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, ఎటువంటి కట్టింగ్ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు తెలియజేశారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరుగుతే కఠిన చర్యలు తీసుకుంటామని,కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని,దళారులను నమ్మి మోసపోదని తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**డాక్టర్ వన్నాల వెంకట రమణ**

వరంగల్ సిటీ నీలగిరి వార్త.



సోమవారం బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఎస్సీ మోర్చా వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో పోచంమైదాన్ నుండి కాశిబుగ్గ సెంటర్ వరకు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని నినాదాలు చేస్తూ పాదయాత్ర నిర్వహించడం జరిగింది. అనంతరం కాశిబుగ్గ జంక్షన్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ.

అనంతరం డాక్టర్ వన్నాల మాట్లాడుతూ బి. ఆర్ అంబేద్కర్ ఒక గొప్ప సామజిక వేత్త. దళిత వివక్షకు గురి అయి, దళితులను అత్యున్నత స్థాయిలో ఉన్నారు అంటే దానికి కారణం రాజ్యాంగకర్తఅంబేద్కర్ .తన జీవితంలో వివక్షకు గురి అయిన తిరుని, తానే ఒక పరివార్తనకు చెందిన వ్యక్తిగా మరి, కుల వివక్షకు గురి అవుతున్న దళితులందరికి న్యాయం సాంఘికంగా, సామజికంగా, రాజకీయంగా, ఆర్ధికంగా వాళ్ళు ఎదుగాలని. అత్యున్నత విద్యను అభ్యసించి అమెరికా, ఇంగ్లాండ్‌లో %ా.ష్టణ%, లా కోర్స్‌ను అభ్యసించి రాజ్యాంగ పొందు పరిచిన వ్యక్తులలో ముఖ్యులుగా ఉన్నారు. వారి జీవిత చరిత్ర ప్రతి ఒక్క భారతీయునికి ఆదర్శప్రయంగా ఉంటుంది. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ గారిని తీవ్రంగా అవమానించి, 1981 ఎన్నికలలో ఓడించాలని చాలా కుట్రలు పన్ని, అంబేద్కర్ మరణించిన అనంతరం కూడా అవమానిచ్చారు.అంబేద్కర్‌ని అన్ని విధాలుగా గౌరవించిన పార్టీ బీజేపీ పార్టీ.అంబేద్కర్‌కి భారత రత్నకు సహకరించిన పార్టీ బీజేపీ.మోదీ అధికారంలో పార్లమెంట్ ఆవరణలో, సుప్రీమ్ కోర్ట్ ఆవరణలో కూడా విగ్రహన్ని ఆవిష్కరించిన పార్టీ బీజేపీ పార్టీ.

దళితుల పట్ల, అంబేద్కర్ పట్ల చిత్త శుద్ధి ఉన్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంట రవి , మాజీ పార్లమెంటు సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, ఎస్సీ మర్చ జిల్లా ఇన్చార్జి రామిండ్ల బాబురావు, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు, ఎస్సీ మోర్చా జిల్లా పదాధికారులు మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, కార్పొరేటర్ గందె కల్పన మరియు బిజెపి జిల్లా పదాధికారులు, వివిధ మోర్చా రాష్ట్ర, జిల్లా నాయకులు, జిల్లా బిజెపి నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

**రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ కొండా సురేఖ.**

**అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్ కరపత్రాన్ని ఆవిష్కరించిన మంత్రి**

**ఈ నెల 14 నుండి 20 వరకు అగ్ని మాపక వారోత్సవాలు.**



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం అని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ అభిప్రాయపడ్డారు.తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ సివిల్ డిఫెన్స్ విభాగం ఈ నెల 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్ని మాపక వారోత్స వాల నేపథ్యంలో వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ (గోడ పత్రిక) పాంప్లెంట్ (కరపత్రం) ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఒక అతి చిన్న నిప్పురవ్వను అలక్ష్యం చేసినా అది మనకు అతి ఘోరమైన ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలిగించవచ్చని, దేశసంపద ధ్వంసం కావచ్చని కాబట్టి అగ్ని విషయంలో ఏమాత్రం అజాగ్రత్త పనికిరాదని సూచించారు.

ఏదైనా అగ్ని ప్రమాదము సంబంధించిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నష్టాన్ని అరికట్టొచ్చని ముఖ్యంగా గృహిణులు దేవుని వద్ద దీపాలు పెట్టే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, షాపింగ్ మాల్స్ హాస్పిటల్స్ ఇండస్ట్రీస్ లలో అగ్నిమాపక విభాగం వారు జాగ్రత్తలను సూచిస్తారని నిర్మాణాలు చేపట్టే క్రమంలో ఖచ్చితంగా వారు సూచించే పద్ధతులను పాటించాల్సి ఉంటుందని అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు దాన్ని అరికట్టడానికి ఫైర్ ఫైటింగ్ వంటి ప్రక్రియల ద్వారా అగ్ని కీలలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు చేపడతారని అన్నారు. వేసవి కాలం నేపథ్యం లో అగ్ని ప్రమాదాలు సంబంధించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఇందుకు సంబంధించి అగ్నిమాపక విభాగం వారు రూపొందించిన కరపత్రాలు గోడపత్రాల ద్వారా ప్రజలు అవగాహన పొంది ప్రమాదాలు సంభవించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి కార్పొరేటర్ లు ప్రవీణ్ కుమార్ భోగి సువర్ణ సురేష్ దిడ్డి కుమారస్వామి డిఎఫ్ఓ కే వి సతీష్ కుమార్ ఎస్ఎఫ్ఓ రాజేశ్వర్ రావు జమేధార్ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా నిర్మాణ పనులను పూర్తి చేయాలి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**28వ డివిజన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వేగవంతంగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.సోమవారం బల్దియా పరిధి 28 వ డివిజన్ రామన్నపేటలో కొనసాగుతున్న అభివృద్ధి పనులతో పాటు డ్రైనేజీల స్థితిగతులను మేయర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి హామీ నిధులు (సీఎంఏ)నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు డ్రైనేజీ పనులను మేయర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేస్తూ 28 వ డివిజన్ పరిధి లో గల రామన్నపేట ప్రాంతంలో మిగిలి ఉన్న ఇతర డ్రైనేజీ నిర్మిత పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు.కాంట్రాక్టర్లకు తగు సూచనలు చేస్తూ వేగవంతంగా నిర్మాణ పనులను పూర్తిచేసేలా చూడాలని రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని.ఇప్పటినుండి ప్రధాన అంతర్గత నాలా లలోపేరుకు పోయిన సిల్ట్ ను తొలగించేలా చూడాలని నాలాల్లో చెత్త వేస్తే జరిమానాలు విధించాలని రాజు స్వీట్ హౌస్ నుండి లోపలి గల్లి వరకు డ్రైనేజీ విస్తరణకు ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజా రెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఏ ఈ మోజామిల్ తదితరులు పాల్గొన్నారు.

## యంజీయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**ప్రపంచ దార్శినికుడు, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్**

**యం జీ యం. ప్రొఫెసర్ డా. మురళి.**

**ఐ యన్ టీ యూ సి 3194 ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ సుదర్శన్ గౌడ్ బత్తిని**



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ఆదివారం ఐ యన్ టీ యూ సి 3194 యం జీ యం బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో యూనియన్ ఆఫీస్ లో బ్రాంచ్ కమిటీ ఆధ్యక్షురాలు శాంత కుమారి అధ్యక్షతన డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగివి.ఈ ప్రోగ్రాంకు యం జీ యం ప్రొఫెసర్ డా. మురళి గారు హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి కేక్ కట్ చేసి కార్యక్రమం ప్రారంభించి మాట్లాడుచూ అంబేద్కర్ పేద ప్రజలకు దైవంతో సమాన మని ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం నాపూర్వ జన్మ సుకృతం, నా అదృష్టం గా భావిస్తున్నాను అన్నారు.విశిష్ట అతిథిలుగా హాజరైన బత్తిని సుదర్శన్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ గారు మాట్లాడుతూ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రపంచ మేధావి, న్యాయ కోవిధుడు, తాత్వికుడు, ఈ రోజు అంబేద్కర్ భావజాలంతోనే భారత దేశ చరిత్ర నడుస్తోందని, ప్రజాస్వామిక చైతన్యం ప్రజల జీవన వ్యవస్థ లో ఉండే కుల, ముడాచారాల భావనకు ప్రత్యామ్నాయ భావ జాలాన్ని రూపొందించుటకు కృషి చేసాడని, విద్యా వంతులైన జాతి దానం తట అదే అభివృద్ధిలోకి వస్తుందని, అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగము వల్ల నే ఈరోజు రిజర్వేషన్స్ అమలు కావడం వల్ల పేద, బడుగు, బల హీన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని, నిరుద్యోగులకు, కార్మికులు, ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగులకు పధోన్న తుల్లో కూడా రిజర్వేషన్స్ రావడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో ఆర్ యం ఓ డా. శశికుమార్, సీనియర్ న్యూరో సర్జన్ డా. రాజ్ మోహన్, డా రామ్ మోహన్, డా. విజయ్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆనంద్ అర్పిని, ఎంజియం బ్రాంచ్ గౌరవ అధ్యక్షురాలు ప్రేమ లత, ప్రధాన కార్యదర్శి ప్రీతి సజని, వర్కింగ్ ప్రెసిడెంట్ సాల్మ, కోశాధికారి సరళ,సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ తిరుమల,మునవర్, గీత, ననిత, భాగ్య లక్ష్మి, నాగ మణి, మేరి, సులక్షన, రాధ, టీ జీ పి ఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు నార్ల వేణు, వెంకన్న, రమేష్, సునీత, ఐ యన్ టీ యూ సి బ్రాంచ్ అసోసియేట్ ప్రెసిడెంట్ కొడిపాక కార్తిక్, బిక్ష పతి, దివ్య, నికిత, నాగ జ్యోతి, అనురాధ, మధుల, శోభా రాణి, ద్రౌ పది, శ్రీధర్ గౌతమ్, సునీల్, అశోక్, సుమంత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



హనుమకొండ నీలగిరి వార్త.

బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పరిపాలన విభాగం భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్‌కు నివాళులర్పించిన వారిలో పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి, ఏఆర్ అదనపు డిసిపి సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు ఇన్స్ స్పెక్టర్లు, ఆర్. ఐలతో పాటు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు.

## అంబేద్కర్ భారతదేశ ప్రజాస్వామ్యానికి స్ఫూర్తిదాత

**కోడిమాల శ్రీనివాసరావు**



భారతరత్న డాక్టర్ భీమ్రావు రాంజీ (బి.ఆర్) అంబేద్కర్ 135వ జన్మదిన పురస్కరించుకొని ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించడం జరిగినది .ఈ సందర్భంగా కోడిమాల శ్రీనివాసరావు వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజకీయ నిరంకుశత్వం కన్నా సామాజిక నిరంకుశత్వం దారుణమైందనీ అందుకే సంఘ క్రూరత్వాన్న, కుల వివక్షతను ఎంతో ఘోరమని ఈ సవాళ్లను ఎదుర్కొని సామాజిక న్యాయాన్ని సాధించాలంటే విద్యనే (బాంబే యూనివర్సిటీ, కొలంబియా యూనివర్సిటీ యూఎస్ఏ మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లోఉన్నత విద్య చదివి న్యాయవాదిగా, తత్వవేత్తగా, సాంఘిక సంస్కర్తగా ,రచయితగా, రాజ్యాంగ శిల్పిగా ) తన మార్గంగా ఎంచుకొని ఎక్కువగా కుల వివక్షత మరియు అణగారిన వర్గాల హక్కులు మరియు అభివృద్ధికి కోసం ఎంతగానో కృషి చేశాడని వీరు భారత ప్రజాస్వామ్యానికి స్ఫూర్తి ప్రదాత అని వీరి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు దేశ పురోగతికి పాటుపడాలని అన్నారు. వీరి సేవలను గుర్తించి భారత ప్రభుత్వం 1990లో భారతరత్న అవార్డును ఇవ్వడం జరిగింది. వీరి జయంతిని" సమానత్వ జయంతి"గా జరుపుకుంటున్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో సీనియర్ వాలంటీర్లు ఫయాజ్, దేవి శ్రీ ప్రసాద్, సాకేత్, రమ్య, అంకిత తదితరులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సత్కరించిన

**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పరాట ప్రభాకర్**



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

సీఎం కప్పు వరంగల్ జిల్లా కిక్ బాక్సింగ్లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు వరంగల్ లోని కరాటే ప్రభాకర్ గృహములో సర్టిఫికెట్స్ అందజేశారు. గోల్డ్ సిల్వర్, కాంస్య పథకాలు సాధించిన క్రీడాకారులను కరటే ప్రభాకర్ అభినందించారు. ఇందుకోసం ఒక రెండు నెలల ఉచిత శిక్షణ ఇవ్వడం జరిగింది. సెక్రెటరీ ఇమ్మడి సంజీవ్ కుమార్, కళ్లెపు సతీష్ చంద్ర, లోహిత్ రెడ్డి, ఆధ్వర్యంలో శిక్షణ అనంతరం విద్యార్థులు మంచి విజయం సాధించడం పట్ల ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో జరిగిన కిక్ బాక్సింగ్ పోటీల్లో కూడా వరంగల్ జిల్లాకి రెండు కాంస్య పథకాలు రావడం విశేషం, క్రీడాకారులని ఆ పలువురు అభినందించారు. కారంపూడి ఆర్యన్, కారంపూడి రిషికేష్, బీహాసిని, వికాస్, యాదవ్, వి పూజ, నిహారిక, భవాని, హరికృష్ణ, యశ్వంత్, సాయి సిద్ధార్థ, ఎం గణేష్, అమూల్య, ఆద్య, గీతిక సాయి, అక్షయ, తృష్టిసోని పలువురు మెడల్ సాధించారు.

## భారీగా పేలుడు పదార్థాల పట్టివేత -నలుగురు అరెస్టు

ముదిగొండ, నీలగిరి వార్త ఏప్రిల్ 14:

ముదిగొండ పోలీసులకు కీలక సమాచారం అందడంతో భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. అనుమతులేమీ లేకుండా పేలుడు పదార్థాలను కలిగి ఉన్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈరోజు మధ్యాహ్నం సుమారు 1 గంట సమయంలో ముదిగొండకు చెందిన (1) పల్లపు రాజు (తండ్రి: వెంకట స్వామి), (2) ఆలకుంట వెంకటేశ్ (తండ్రి: దుర్గయ్య), (3) ఆలకుంట ఉపేందర్ (తండ్రి: వెంకయ్య), (4) కొప్పుల ప్రసాద్ (తండ్రి: గద్దేయ్య) అనే నలుగురు వ్యక్తులు అనుమతుల్లేకుండా పేలుడు పదార్థాలు కలిగి ఉన్నారన్న సమాచారం మేరకు ముదిగొండ ఎస్.ఐ అనంత రాములు తన సిబ్బందితో కలిసి వెంటనే స్పందించారు.తద్వారా, వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 300 జిలటిన్ స్టిక్స్, 2 డిటోనేటర్లు, ఒక నేగ్గర్ బాక్స్ మరియు పేలుడుకు ఉపయోగించే వైర్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఈ నలుగురిని పోలీస్ స్టేషన్‌కు తరలించి సంబంధిత సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేశారు.ఈ ఘటనపై ముదిగొండ పోలీస్ అధికారుల చర్యలను ప్రజలు ప్రశంసిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమంగా పేలుడు పదార్థాలను కలిగి ఉండటం పట్ల పోలీసులు గట్టి చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## సీపీఐ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కదారి రాములు అధ్వర్యంలో
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కదారి రాములు ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల కోసం అంటరానితనం నిర్మూలన కోసం మనిషి సమానత్వం కోసం ఓటు హక్కు లాంటి ప్రజలను చైతన్య పరిచే చట్టాలను రాజ్యాంగంలో పొందు పరిచారని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచనలు వారి ఆశయాలను కొనసాగిస్తామని కదారి రాములు అన్నారు నాంపల్లి పల్లగుట్టలో దళితులకు ఇచ్చిన భూములను వారికే చెందేలా చూడాలని మర్రిపెల్లిలో ఎస్సిలకు ఇచ్చిన భూములను వారికే కేటాయెంచాలని ఎస్సి ఎస్టీ మైనారిటీ కులాలు పోడు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని మరిమడ్లలో ఎస్సి,ఎస్టీ మైనారిటీ కులాలు సాగు చేసుకుంటున్నటు వంటి 80 ఎకరాలకు పట్టాలు ఇవ్వాలని వేములవాడ ఎల్లమ్మ వద్ద స్థలాలను బ్లాక్ లిస్టు లోనుండి తీసి ఎస్సిలకు ఇవ్వాలని రైతుల మీద పెట్టిన కేసులను ఎత్తివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కార్యదర్శి గాజుల పోశెట్టి కోరేపు శ్రీనుకుమ్మరి లక్ష్మన్ కుమ్మరి చిన కొమురయ్య కోరేపు.క్రాంతిపెంట లింగం పెంట బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

### ఏఎంసీ చైర్మన్ మా రెడ్డి రజిత వెంకటరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ప్రపంచమేధావి విద్యాదికులు జ్ఞానసంపన్నులు, సమసమాజ స్థాపనకై,తన జీవితాన్నే అంకితం చేసినత్యాగాశీలి తనకెదురైనా అవమానలే అక్షర ఆయుధాలుగా మలిచి నిరంతరం అలుపెరుగని పోరాటం చేసి, అనగారిన జీవితాల్లో వెలుగులు నింపిన మానవత వాది, మనువాదుల గుండెల్లో సింహ స్వప్నమై నిలిచి అమానవీయా అనాలోచన సంకుచిత, అసమానత, వివక్షలో భాగమైన కులం అనే కుళ్ళును హేయమైన ఆలోచనలను కూకటి వేళ్ళతో పేకిలించిసర్వ మానవాలికి స్వేచ్ఛను సమానత్వాన్ని ప్రసాధించిన మానవత వాది డా, బి, ఆర్, అంబేద్కర్ 135వ జన్మదిన సందర్భంగా వారికి ఇవే మా హృదయపూర్వక వినమ్ర ఘన నివాళులు..అంటు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ స్మరించుకున్నారు .తర్వాత గవర్నమెంట్ దవఖానాలో పండ్ల పంపిణీ చేశారు. అనంతరం ఎల్లారెడ్డి మండలంలోని అడ్విలింగాల గ్రామంలో కూడా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బీఅర్ఎస్ నాయకులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని టెంపుల్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గౌరవ మాజీ కౌన్సిలర్లు మారం కుమార్. నరాల శేఖర్ గోలి మహేష్ నీలం శేఖర్. సిరిగిరి చందు జోగిని శంకర్ కుమ్మరి శ్రీను ముద్రకుల్ల వెంకటేష్ కొండా నరసయ్య శ్రీకాంత్ నీరటి.కిరణ్ కుమార్ దమ్ము భాస్కర్ అనిల్ సందీప్ దేవరాజ్ టిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## బి వి పి నీ బలోపేతం చేయాలి

వరంగల్ సిటీ నీలగిరి వార్త.




సమాజ సేవలో భారత్ వికాస్ పరిషత్ ( బి వి పి ) నిర్వహిస్తున్న కార్యక్రమాలను బలోపేతం చేసేందుకు సహకరించాలని బి వి పి ఓరుగల్లు శాఖ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. సోమవారం హనుమకొండ లోని డిఫడైల్ హై స్కూల్లో బి వి పి సంవత్సరాంతపు కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, గత ఏడాది బి వి పి నిర్వహించిన కార్యక్రమాలు గణనీయంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కే., సత్యనారాయణ మాట్లాడుతూ 2024-25 సం"లో సుమారు వందమంది పేద రైతులకు 10 పవర్ స్ప్రేయర్ లను గీసుగొండ, దామెర, కమలపూర్ మండలంలోని రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. హనుమకొండ ఒకేషనల్ కళాశాలలో ఇంటర్ చదివి ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సీట్ సాధించిన వెంకటేష్ అనే విద్యార్థికి లాప్టాప్ అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. రక్తహీనత తో బాధపడుతున్న 200 విద్యార్థినిలకు హిమోగ్లోబిన్ పరీక్షలు జరిపి, ఐరన్ కాల్షియం విటమిన్ మాత్రాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. అంతేగాక వ వికలాంగులకు కృత్రిమ అవయవాలను అందించడం విద్యార్థులకు దేశభక్తి క్విజ్ పోటీలను నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి వి పి సలహాదారులు డాక్టర్ సమ్మిరెడ్డి బి.యన్.రెడ్డి మాట్లాడుతూ, బి వి పి కార్యక్రమాలను మరింత విస్తృతపరచాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సహృదయ, గిరిజ మనోహర,బి వి పి కోశాధికారి వెంకట్ రెడ్డి,చంచల్ అగర్వాల్ రామారావు, వివేకానంద్, సౌమిత్రి లక్ష్మణచార్యులు పాల్గొన్నారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

భారత రాజ్యాంగ శిల్పి, మహానాయకుడు డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 134వ జయంతిని కామారెడ్డి జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమానికి చందర్ నాయక్ అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), మద్ది చంద్రకాంత్ రెడ్డి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్, శ్రీమతి రజిత జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి, దయానంద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్సీ కార్పొరేషన్, శ్రీమతి వీణ రెవెన్యూ డివిజనల్ అధికారి కామారెడ్డి, వివిధ దళిత ,బహున సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద మరియు మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఉన్న విగ్రహానికి పుష్పాంజలి ఘటించి. డాక్టర్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ఆయన జీవితం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన పోరాటాలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తీసుకున్న చర్యలు సభలో ప్రసంగాల ద్వారా వివరించబడ్డాయి.



చందర్ నాయక్ అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) మాట్లాడుతూ, "డా. అంబేద్కర్ గారి చూపిన మార్గం మనందరికీ ఆదర్శంగా ఉండాలి. ప్రతి ఒక్కరికీ సమానావకాశాలు కల్పించాలన్న ఆయన ఆశయాన్ని నెరవేర్చేందుకు మన మందరం కలసి పనిచేయాలి" అని పేర్కొన్నారు. అదే విధంగా, విద్యార్థులు అంబేద్కర్ స్టడీ సర్కిల్, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం లను వినియోగించుకొని తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని,అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిది పథకం, రాజీవ్ యువ వికాసం వంటి ప్రభుత్వ పథకాల సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.మద్ది చంద్రకాంత్ రెడ్డి గారు,జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మాట్లాడుతూ, "అంబేద్కర్ గారు గ్రంథాలయాల అభివృద్ధికి అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నము అని తెలియచేశారు. పుస్తకాలు, విజ్ఞానం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావడమే ఆయన ధ్యేయం" అని తెలియజేశారు.ఈ కార్యమంలో దళిత, బహుజన సంఘాల నాయకులు,సభ్యులు,ప్రతినిధులు, విద్యార్థులు, మహిళలు మరియు సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయటం జరిగింది.

## అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలి

### అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించిన తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య

నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : ఏప్రిల్ 14:

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ము స్త్యాల గ్రామం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య, గ్రామస్తులు ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేనిదని లావణ్య అన్నారు. దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శని కతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయా లను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రామగిరి నాగరాజు సుందిల్ల కృష్ణా కాంగ్రెస్ పార్టీ విలేజీ అధ్యక్షులు రాము రఘు సంజీవ్ రాకేష్ కృష్ణ స్వామి పోసమ్మ లక్ష్మీ రాజేషం పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే కూనంనేని

### చైతన్య యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు బొమ్మెర శ్రీనివాస్

నీల గిరి వార్త భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో

కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అంబేద్కర్134 వ జయంతి కార్యక్రమం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో సోమవారం తేదీ 14/06/2025 నిర్వహించా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు హాజరై ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల చైతన్య యాత్ర కరపత్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గల సగం భూభాగం ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు జడ్పీటీసీ, ఎంపీటీసీలు గత ప్రభుత్వంలో జనరల్ లో కలపడం వలన ఎస్సీ కులాలకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం ముందు ఉంచాను అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఎస్సీ కులాలతోపాటు మరియు బీసీ కులాలకు జడ్పీటీసీలు ఎంపీటీసీలు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అసెంబ్లీలో ప్రస్తావించడమే కాదు స్థానిక రిజర్వేషన్లు అమలయ్యేంతవరకు ఏజెన్సీ ప్రాంత షెడ్యూల్డ్ కులాలకు అండదండగా ఉండి అమలు చేయాలని కూనంనేనికి విజ్ఞప్తి చేశారు.ఈ



అదే విధముగా విద్యార్థి లోకానికి రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు గడువు తేదీని పొడిగించాలని కోరినారూ ఎందుకనగా శని.ఆది సోమవారాలకు ప్రభుత్వం సెలవులు ఇచ్చినందున రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు కోసం ప్రభుత్వం సంకల్పించినా ఉదేశం నెరవేరా నందున గడువు తేదీని పొడిగించాలని కోరినారూ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు,షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ కాకెల్లి సైమన్,(సుమన్) సలహాదారులు, మద్దెల శివకుమార్,మాజీ జెడ్పిటిసి పరంజ్యోతి రావు, అంబేద్కర్ జయంతి ఉత్సవాల కన్వీనర్ మార పాక రమేష్ కుమార్, కూస పాటి శ్రీనివాస్,బొంకూరి పరమేష్, చదలవాడ సూరి, చిన్ని,షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్,రజిని అంబేద్కర్,జి సలిగంటి కొమరయ్య, కత్తి బాలకృష్ణ,కండే రాములు,ఎనగంటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమ కెరటం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ .

### ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి.

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సామాజిక ఉద్యమ కెరటం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని ఆయన స్ఫూర్తితో భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని దేశాన్ని కాపాడుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఎంసిపిఐ (యు) ఆధ్వర్యంలో స్థానిక ఓంకార్ భవన్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశాన్ని మతం భాషా ప్రాంతం పేరుతో విచ్ఛిన్నం చేసి అధికారాన్ని కాపాడుకునేందుకు దోపిడి పాలకులు నిరంతరం ప్రయత్నిస్తున్నారని ఈ క్రమంలో అన్ని వర్గాలకు సమన్యాయం కోసం ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగాన్ని సైతం మార్చేందుకు బిజెపి మతోన్మాద పాలకులు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో కలలుకని దేశాన్ని సామాజికంగా ఆర్థికంగా బలోపేతం




చేసేందుకు రాజ్యాంగాన్ని రచిస్తే అందు విరుద్ధంగా పాలకులు వివరిస్తూ అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని అలాంటి వారే మళ్లీ అంబేద్కర్ పేరు జపం చేయడం సిగ్గుచేటు అన్నారు. అంబేద్కర్ ఆశయాలను భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి రాష్ట్ర నాయకులు మందరవి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ రాష్ట్ర జిల్లా నాయకులు సుంచు జగదీశ్వర్ చంద్రయ్య రాజిరెడ్డి కొమురయ్య సావిత్రి నాగేష్ ఉదయ రవి మల్లికార్జున్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గోవిందరాజుల స్వామి రథోత్సవం

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం పెద్ద రథోత్సవం రెండవ రోజును పురస్కరించుకుని రథశాల నుండి ప్రారంభమైన రజకుల వాడ, రాధిక టాకీస్, జిపిఎన్ రోడ్డు లోని దుర్గేశ్వర ఆలయం చేరుకుంది,స్థానిక కార్పొరేటర్ చింతాకు అనిల్ కుమార్ సారథ్యంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఈవో ఎం భాస్కర్ ,అర్చకులు జగన్నాథం,వేణు ,వారియోగుల వేణు మాధవ్, కిరణ్ స్వామి, అనిల్ స్వామి, మధు స్వామి, ముదిరాజ్ రథసారథి చింతాకుల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నది. సోమవారం కార్యక్రమంలో బయ్యస్వామి, మురళి, ఆది నారాయణ, పరశు శ్రీనివాస్, వేణు ,యాట సత్య నారాయణ ,రాజు, రాజేష్, శివ, అరుణ్, పాల్గొనగా



కార్పొరేటర్ అనిల్ మాట్లాడుతూ రేపు పిన్న వారి వీధి, ఎల్లం బజార్ గుండా సత్య హాస్పిటల్ చేరుకుంటుందని అదేవిధంగా శ్రీశ్రీ గోవిందరాజ స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఆయురారోగ్య ఆర్థిక అభివృద్ధిలో గోవిందరాజ స్వామి తోడుంటాడని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ పెద్దలు, రథసారథులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత, వ్యక్తులపై కేసు నమోదు: ఎస్సై

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన మార్గం రాంజీ, అడ్విలింగల్ గ్రామానికి చెందిన ఆదిల్ తేదీ: 14.04.2025 నాడు అర్ధ రాత్రి 12.00 గంటల తర్వాత పోసానిపల్లి గ్రామ శివారులో గల వాగు నందు అక్రమంగా ఇసుకను తవ్వి ట్రాక్టర్ లలో లక్ష్మాపూర్ గ్రామానికి తరలిస్తున్నారనే సమాచార మేరకు మార్గమధ్యలో అడ్విలింగల్ గేట్ వద్ద ఎల్లారెడ్డి ఎస్ఐ మరియు సిబ్బంది ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని వాటిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి వారిపైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్లారెడ్డి ఎస్ ఐ బొజ్జ మహేష్ తెలిపినారు.

## కుక్కలగూడూరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : ఏప్రిల్ 14

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి డా. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో మనాలి ఠాకూర్ మాట్లాడుతూ డా. అంబేద్కర్ జీవితం, సిద్ధాంతాలు ప్రతి భారతీయుడికి ప్రేరణ అని పేర్కొన్నారు. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాక, సామాజిక న్యాయానికి నిలువెత్తు రూపం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి,గ్రామ మాజీ సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత, మహిళా సంఘాల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులు అర్పించిన మంత్రి కొండా సురేఖ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సమసమాజ స్వాప్నికుడు భారతరత్న బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని కాశిబుగ్గ జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడతూ సమానత్వానికి శిల్పి,రాజ్యాంగానికి నేత, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆయన ఆలోచనలు, ఉద్యమాలు ఇప్పటికీ మార్గదర్శకమే. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహా మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తిశిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేటి తరానికి ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకం. భారత రాజ్యాంగ రూపశిల్పి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని సేవలు స్మరిస్తూ ఘననివాళులు.

## తూర్పు నియోజకవర్గం జర్నలిస్టులకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలి

### వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

జర్నలిస్టులపై పక్షపాత వైఖరి సరైన పద్ధతి కాదు.జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి తూర్పు నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లను కేటాయించాలి.నిర్మించిన తర్వాత అందించకుండా జాప్యం చేయడం తగదు.జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి.లేకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులకు మద్దతుగా ఉద్యమంచే పడతాం.

కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం.ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానకర్తలైన జర్నలిస్టులను ఇబ్బందుల గురి చేయడం సరైన పద్ధతి కాదు. నిత్యం వార్తల సేకరణలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కలం కార్మికులైన జర్నలిస్టులను ప్రభుత్వము ఇబ్బందులు పెట్టడం మాను కోవాలి. వరంగల్లో నిర్మించిన ఇండ్లను తక్షణమే అర్హత జాబితా ప్రకారం అందించాలి. రాజకీయనాయకులమెప్పుకోసంజాప్యంచేయడంతగదనీ అన్నారు.

# డ్రైనేజీ దుర్గంధం పై ప్రజల నుండి ఫిర్యాదులు

**స్పందించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్**

**రెండు రోజులలో పూర్తి చేయాలని కమిషనర్ కు ఆదేశాలు**

**యుద్ధ ప్రతిపాదికన పనులు చేపట్టిన**

**కమిషనర్, ఏ ఈ, శానిటరీ ఇన్స్పెక్టర్**



దేవరకొండ నీలగిరి వార్త

పట్టణంలోని హనుమాన్ నగర్ దుర్గా మిల్క్ సెంటర్ సమీపాన డ్రైనేజీ దుర్గంధం తోపాటు పాదాచారులకు సైతం మురికి నీరు రోడ్డుపై రావడంతో నడవడం కష్టంగా మారిందని ప్రజల నుండి ఎమ్మెల్యేకు ఫిర్యాదులు అందాయి. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కమీషనర్ వై. సుదర్శన్ కు పరిస్థితిని వివరించారు. రెండు రోజులలో దుర్గంధం మురికి నీరు లీకేజీ పై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఏ ఈ శానిటరీ ఇన్స్పెక్టర్ లు సోమవారం పరిస్థితులను తెలుసుకొని పనులు వేగంగా చేపట్టారు .రెండు రోజులలో పూర్తిస్థాయిలో పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తే జవాన్ శరత్ మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామాన్ని దత్తత తీసుకున్న ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్







గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి ఏప్రిల్ 14:

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా గట్టుప్పల్ మండలం తేరటుపల్లి గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విగ్రహ దాత ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఇరుగు దిండ్ల భాస్కర్ హాజరై విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలోని సమస్యలను వారి దృష్టికి తీసుకు వెళ్లడంతో భాస్కర్ సహృదయంతో స్పందించిన ఆయన అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవడమే తమ లక్ష్యం అని,చెప్పడం కాకుండా చేసి చూపుతానని గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నానని చెప్పారు. అన్నీ తానై అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్రంలోనే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలోని ప్రైమరీ స్కూల్లో స్వీపర్గా పనిచేస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన కిన్నెర భూలక్ష్మి తన కూతురి వివాహ ఆర్థిక ఇబ్బందుల గురించి చెప్పడంతో వెంటనే 50వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. గ్రంథాలయాన్ని నిర్మించిన మీరు న్యూస్ పేపర్స్ తో పాటు, బుక్స్ ఉంటే చదువుకోవడంతో విజ్ఞానం పెరుగుతుందని, విద్యార్థులకు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలంటే కంప్యూటర్లో రాణించాలని అందుకుగాను కంప్యూటర్లను ఏర్పాటు చేయాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కట్ట నరసింహ కోరారు. గ్రంథాలయం లో పుస్తకాలు, కంప్యూటర్లు ఇస్తానని హామీ ఇవ్వడంతో గ్రామ ప్రజల తరపున అభినందనలు తెలిపారు. చైర్మన్ భాస్కర్ కు శాలువాలు కప్పి పూల బొకేలను అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కట్ట నరసింహ, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, మాజీ ఎంపిటిసి గొరిగ సత్తయ్య, మాజీ సర్పంచ్ మలిగే శ్రీశైలం, సింగం వెంకటేశం, సింగిల్ విండో డైరెక్టర్స్ గిరి సత్తయ్య, ఆచ్చిన శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తలారిసాయిలు, బరిగల ధర్మయ్య, బరిగల రవి,అమర్ గౌడ్, రోహిత్ గౌడ్, రాఘవేందర్ రెడ్డి, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం సమర్పించి సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 14

మునగాల:మండలపరిధిలోని నర్సింహాపురం లో గ్రామపంచాయతీ కార్యాలయంలో. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో. గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ ముందుగా అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తదుపరి. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి. గ్రామాల అభివృద్ధి కి సహకరించాలని తదితర అంశాలపై. కూడిన వినతిపత్రాన్ని అంబేద్కర్ గారి చిత్రపటానికి అందించారు తదుపరి సత్యనారాయణ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు ఎంపీటీసీ ఎంపీపీ జడ్పిటిసి జడ్పి చైర్పర్సన్ మున్సిపల్ కౌన్సిలర్ లు మున్సిపల్ చైర్ పర్సన్. ఇంకా వివిధ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పదవీకాలం పూర్తయి. ఏడాది దాటిన నేటి వరకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు లేకపోవడం వల్ల. కేంద్రం అందించే ఆర్థిక సంఘం నిధులు మరియు రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధుల లేమితో. వచ్చే అరాకోరా నిధులతో,అధికారుల పర్యవేక్షణలో ఆశించిన అభివృద్ధి జరగక పాలన గాడి తప్పి పారిశుధ్యం పడకేసిందని.కేవలం అధికారులపైనే అన్నిబాధ్యతలు పెట్టి అభివృద్ధిని కాన్షించడం. బాధాకరమని అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా . ఆయన రాసిన రాజ్యాంగ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని,పల్లెల పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలని.పల్లెలు అభివృద్ధి చెందుతేనే పట్టణాలు అభివృద్ధి చెందుతాయని తద్వారా రాష్ట్రాలు దేశం అభివృద్ధి చెందుతుందని. కావున తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి విజ్ఞప్తి చేశారు ఈకార్యక్రమంలో. పానుగుల లింగయ్య, వీరబోయిన మురళీ, వీరబోయిన లిఖేష్, తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**పూల మాలలు వేసి నివాళులు అర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**





దేవరకొండ నీలగిరి వార్త

భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజా స్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.బి.ఆర్ అంబేద్కర్ 134వ జన్మదిన పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల సాధన దిశగా ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తున్నదని అన్నారు.ఎస్సీ వర్గీకరణ, కుల గణన, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి అంశాలే ఇందుకు మేలిమి ఉదాహరణలుగా పేర్కొన్నారు. ఆ మహనీయుని జయంతి నాడే, దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ కల సంపూర్ణంగా నెరవేరుతుండడం మరింత సంతోషాన్ని కలిగిస్తోందన్నారు.ఆయన రాసిన రాజ్యాంగం వల్లే నాడు తెలంగాణ రాష్ట్ర కల నెరవేరిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి, తహసీల్దార్ సంతోష్ కిరణ్,మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వడ్త్య దేవేందర్ నాయక్, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు తిపార్థి రుక్మా రెడ్డి, హన్మంతు వెంకటేష్ గౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, ఇంచార్జి ఏ టి డబ్ల్యూ కరుణ శ్రీ, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణయ్య ,పాప నాయక్, మాజీ కౌన్సిలర్ పొన్నబోయిన భూదేవి సైదులు, ఇలియాస్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,నాయకులు ఎకుల డాక్టర్ రాజా రావు,కంబాల పల్లి వెంకటయ్య,దాసరి చెన్నయ్య,చిత్రం వినోద్, అంకురి సుగుణయ్య,పొట్ట సుగుణయ్య, ప్రదీప్, అంకురి శివ,పండ్ల శ్రీను,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**-అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ లోని మోవ్ లో జన్మించారు.**

**-అంబేద్కర్ జయంతి రోజున ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు మూసి ఉంటాయి.**

**-అంబేద్కర్ బొంబాయి విశ్వవిద్యాలయంలోని హెల్ఫిన్ స్టోన్ కళాశాల నుండి పట్టా పొందారు.**



మద్దిరాల నీలగిరి వార్త ఏప్రిల్ 15

సూర్యా పేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం పాల్వాయి బాలయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మార్త కృష్ణమూర్తి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ జయంతిని ఏప్రిల్ 14న జరుపుకుంటాము ఈ రోజును మానవత్వ దినోత్సవం అని కూడా అంటారు అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం వల్ల వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటాం అంబేద్కర్ తన జీవితాన్ని అంటరాని వారిపై వివక్షను నిర్మూలించడానికి మహిళలు కార్మికులు హక్కుల కోసం పోరాడటానికి అంకితం చేశారు ఆయన రాజకీయ ప్రజాస్వామ్యం సామాజిక ప్రజాస్వామ్యం పునాదిపై నిలబడాలని విశ్వసించాడు స్వేచ్ఛ మానవత్వం సోదర భావాన్ని జీవిత సూత్రాలుగా గుర్తించారని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మద్దిరాల మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నలమాస ఉపేందర్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు సుల్తాన్ నరేష్ ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ కొడిశాల లింగయ్య రాంపాక వెంకన్న మేడిదల అనిల్ రాంపాక బాబు గోల్కొండ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయ స్తంభ(శంఖు) స్థాపన



గట్టుప్పల్: నీలగిరి వార్తా ప్రతినిధి ఏప్రిల్ 14:

నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్రంలో ప్రముఖ ప్రాచీన దేవస్థానమైన శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయం నిర్మాణానికి భక్తులు స్వచ్ఛందంగా ముందుకు రావడంతో, సోమవారం దేవాలయ నిర్మాణానికి స్తంభ (శంఖు)స్థాపన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామున గణపతి పూజ,స్వస్తివాచనం, వాస్తుపూజ మరియు నవగ్రహపూజ,హోమాలు కీసరగుట్ట ఆగమ శాఖ ప్రధాన అధ్యాపకులు బ్రహ్మశ్రీ పుల్లేటికుర్తి గణపతి శర్మ, బ్రహ్మశ్రీ మాడ పాపయ్య శర్మ, శివ శ్రీ పురాణ మఠం శివానందం,బ్రహ్మశ్రీ మాడ సుధాకర్ శర్మ, బ్రహ్మశ్రీ మాడా వెంకటరమణ శర్మ,శివశ్రీ పురాణమఠం విద్యాసాగర్,బ్రహ్మశ్రీ పాల పవన్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా వేదమంత్రాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామస్థులతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. సాంస్కృతిక, నృత్య కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. దేవాలయ నిర్మాణానికి విరాళాలు అందించిన దాతలకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు యిడం శ్రీనివాస్,అధ్యక్షులు యిడం భాస్కర్,యిడం వెంకటేశం,మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మాజీ ఎంపీపీ అవ్వారి గీత శ్రీనివాస్, జెల్ల షణ్ముఖి, మాజీ సర్పంచ్ నామని జగన్నాథం, మాజీ ఎంపీటీసీ చెరిపెల్లి భాస్కర్,జెల్ల సూర్యకాంత్, దోర్నాల అంజయ్య,దోర్నాల నరేందర్ భక్తులు గ్రామ ప్రజలుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**హాజరైన మండల అధికారులు మునగాల సీ.ఐ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో కె రమేష్ దీన్ దయాల్, ఎస్సై బి ప్రవీణ్ కుమార్**

**ప్రపంచ మేధావి భారతదేశ దిక్సూచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:ఏప్రిల్ 14:

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని నేలమర్రిలో జై భీమ్ యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించడం జరిగినది.సోమవారం ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజుఅధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిసభ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మునగాల సి.ఐ రామకృష్ణారెడ్డి,ఎంపీడీవో కె రమేష్ దీన్ దయాల్, ఎస్సై బి ప్రవీణ్ కుమార్, లు పాల్గొనిఈసందర్భంగా వారు మాట్లాడుతూ,భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఆయన అనేక అనగారిన వర్గాలకు రాజ్యాంగం ద్వారా హక్కుల్ని కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. మహిళా హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అందరికీ విద్య వైద్యం ఉచితంగా అందించాలని ఉపాధి కల్పించాలని ప్రతి ఒక్కరు కూడా చదువుకొని రాజ్యాంగ హక్కుల ద్వారా అందరు ఎదగాలని కోరుకున్న మహనీయుడు గ్రామ ప్రజలందరూ మహనీయుడి ఆశయాలనుముందుకు తీసుకెళ్లాలని, ఆశయాన్ని ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన నివాళిఅర్పించినట్టుగా నిజమైన అంబేద్కర్ భావాలు కలవారని అని అన్నారు, సభ అనంతరం నూతనంగా ఉద్యోగం పొందిన నగరికంటి త్రివేణి,పాతకోట్ల ప్రవళిక, సిర్ర శ్రీను,కుడుముల లింగయ్య,లకు మరియు వారి తల్లిదండ్రులకు అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువా,బొకే,లతో సన్మానించారు, సన్మానం అనంతరం అన్నదానకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,ఈకార్యక్రమంలో కలకోవ గ్రామ స్పెషల్ ఆఫీసర్ బుంగరాజు, పంచాయతీ సెక్రెటరీ దొంగరి సైదులు,ఎం.ఎస్.పి.జిల్లా ప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య,మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు సిర్ర శ్రీనివాస్, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు మాతంగి ఏసుబాబు, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి బుర్రి శ్రీరాములు,ఎం.ఎస్.పి. మండలఅధ్యక్షులు లంజపల్లి శ్రీను,సిపిఎం పార్టీ మండలకమిటీసభ్యులు మండవ వెంకటాద్రి,నాగార్జునపు నరసింహచారి, బీసీ సెల్ నాయకులు సుంకరి శ్రీనివాసరావు, స్వేరో మునగాల మండలఅధ్యక్షులు గద్దల మోహన్ కుమార్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సిర్ర గణేష్, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖఅధ్యక్షులు పాతకోట్ల బాలయ్య, అంబేద్కర్ యువజనసంఘంసభ్యులు మునగలేటి విగ్నేష్, చిర్రా అంజి,పాతకోట్ల విక్రమ్, మునగలేటి మహేందర్,చిర్రా విజయ్,మంద రాజేష్, బచ్చలకూరి రాజేష్,బచ్చలకూరి సత్యం, పాతకోట్ల కోటేష్, పాతకోట్ల ప్రభాస్, సిర్రవిక్రం,పాతకోట్ల గోవర్ధన్, ఉప్పరి వంశీ,ఉప్పరి భరత్, గద్దల ఋషి, గ్రామపంచాయతీ సిబ్బంది వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులుపాల్గొన్నారు.

# డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నివాళి



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నియోజకవర్గం గుండ్లపల్లి మండల పరిధిలోని గోనబోయినపల్లి గ్రామంలో మహానేత, భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరిం చుకుని, ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి నాయక్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలు, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ఇప్పటికీ కోట్లమంది ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమలో గోనబోయినపల్లి ఉప సర్పంచ్ శ్రీనివాస్, వరిమళ్ళ మల్లేష్, గాడిగ నాగరాజు, పులిజాల శ్రీనివాస్, వరికుప్పల రవి తదితరులు పాల్గొనడం జరిగింది.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం అక్రమంగా రవాణా చేస్తున్న డాక్టర్ పట్టుకోవడం జరిగింది మండల పరిధిలోని మామిళ్ల మడవ గ్రామానికి చెందిన కొంపెల్లి అనిల్ తండ్రి లింగమల్లు ట్రాక్టర్ నెంబర్ 29 2230 నెంబర్ గల ట్రాక్టర్తో ప్రజా సంపద అయినా ఇసుకను కొల్లగొడుతూ ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మావిళ్ళ మడువ వాగు నుండి పీర్ల తండాకు అక్రమంగా ఇసుక రవాణా చేయుచుండగా పీర్యా తండా వద్ద ట్రాక్టర్ ను పట్టు బడి చేసి ట్రాక్టర్ ను సీజ్ చేసి ఓనరుపై కేసు నమోదు చేసినట్టు స్థానిక ఎస్సై వీరన్న తెలిపారు మండలంలో ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపైన చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పోలీస్ స్టేషన్లో తాళ్లపల్లి కంట్లంకు సన్మానం



మద్దిరాల నీరగిరి వార్త ఏప్రిల్ 15

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో తాళ్లపల్లి కంట్లంను సన్మానించడం జరిగినది మండల పరిధిలోని గోరంట్ల గ్రామానికి చెందిన తాళ్లపల్లి కంట్లం స్థానిక పోలీస్ స్టేషన్ కు 15 వేల విలువ గల ఫర్నిచర్ను ఇవ్వడం జరిగింది ఫీస్కు ఫర్నిచర్ను విసరణ చేసిన కంట్లం ను గ్రామస్తుల సమక్షంలో ఎస్సై వీరన్న శాలువాతో సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో సిబ్బంది వీరసోములు శ్రీనివాస్ మల్సూరు మరియు మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సురేష్ గ్రామస్తులు తదితరు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 14



మునగాల: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం అని సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీ రాములు అన్నారు. మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండలకమిటీఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జాయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ నాయకులు స్టాలిన్ రెడ్డి, మండవ వెంకటాద్రి,మిటగడుపుల రోశయ్య,డివైఎఫ్ఐ నాయకులు గడ్డం వినోద్, పలువురు యువకులుతదితరులు పాల్గొన్నారు.